@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సంపుటి : 2
సంచిక : 260
శుక్రవారం 21 ఆగస్టు 2026
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు

- రాష్ట్రాల మధ్య సహకారంతోనే వికసిత్ భారత్ లక్ష్యం
- 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దక్షిణాది రాష్ట్రాలు
- ఏపీ పునర్విభజన చట్టంలో అపరిష్కృత అంశాలపై తక్షణ నిర్ణయం
- 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు



**మహాబలిపురం**

రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు కలసికట్టుగా ముందుకు సాగితే భారతదేశ అభివృద్ధికి మరింత బలమైన చోదకశక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. 2047 నాటికి దక్షిణ భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సామర్థ్యం ఉందన్నారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. 24 అంశాలతో కూడిన ఎజెండాపై సమావేశంలో చర్చించారు. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య - మిగతా3లో



# లోకేష్ రాజీనామా చేయాల్సిందే!

- స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత జీవోలు మారుస్తారా?
- ఇందులో మతలబు ఏమిటి
- అందుకే తమ హయాంలో నిర్వహించిన గ్రూప్-1పై తప్పుడు ఆరోపణలు
- డీఎస్సీ అక్రమాలు, గ్రూప్-1 నియామకాలపై సీబీఐ విచారణకు సిద్ధమా
- సీఎం చంద్రబాబుకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సవాల్

**తాడేపల్లి**

"జీవో నంబర్ 4, జీవో నంబర్ 47 ద్వారా గేట్లు ఎత్తారు. పోటీ పరీక్ష అవసరం లేకుండా నియామకాలకు మార్గం తెరిచారు. స్పోర్ట్స్ కోటాలో దాదాపు 372 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. రిక్రూట్మెంట్ పూర్తయిన తర్వాత జీవోలు 23, 56 ద్వారా మళ్లీ ఆ గేట్లు మూసేశారు. ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత జీవోలు ఎందుకు వెనక్కి తీసుకున్నారు?" అని మాజీ ముఖ్యమంత్రి - మిగతా3లో

## విద్యార్థుల కంటే మంత్రుల కుక్కలకే మెరుగైన సౌకర్యాలు

- వారి పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకే పంపాలి : దీప్కే
- మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ కన్వీనర్ అభిజీత్ దీప్కే డిమాండ్
- పాఠశాలల దుస్థితికి ప్రజాప్రతినిధులు, మంత్రులే బాధ్యత వహించాలి




## నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చు

- PM CARES నిధిపై ఖర్గే ప్రశ్నలు
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 87.85 లక్షలు మాత్రమే ఖర్చు చేశారని ఖర్గే వెల్లడి
- అత్యవసర పరిస్థితుల కోసం ఏర్పాటు చేసిన నిధిలో వేల కోట్ల రూపాయలు ఎందుకు మూలుగుతున్నాయని ప్రశ్న




# రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

- ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఎవరికీ ప్రయోజనం ఉండదు
- న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు ఈ సమస్యలను పరిష్కరించలేవు
- సెప్టెంబర్లో 4 రాష్ట్రాల సీఎంలతో ఢిల్లీలో భేటీ నిర్వహిస్తాం
- సదరన్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**హైదరాబాద్/చెన్నై /అమరావతి**

దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి దేశ ప్రగతికి మూలాధారమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జలవివాదాలను న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు పరిష్కరించలేవని.. పరస్పర సంప్రదింపులతోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవడం తప్పు కాదని.. అయితే ఆ నెపంతో నీటిని సముద్రంలోకి వదిలేస్తూ ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఏ ఒక్కరికీ ప్రయోజనం ఉండదన్నారు. అందుకే తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య నెలకొన్న జల వివాదాలపై చర్చించడానికి సెప్టెంబర్ తొలి వారంలో ఢిల్లీలో ఆయా రాష్ట్రాల సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని అమిత్ షా ప్రకటించారు. తమిళనాడులోని మహాబలిపురంలో గురువారం జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ భేటీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడంతో), తమిళనాడు సీఎం సి.జోసెఫ్ విజయ్, ఏపీ సీఎం చంద్రబాబు, కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్, - మిగతా3లో



## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు

- అమెరికా కమిషన్ సంచలన వ్యాఖ్యలు
- ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని యూఎస్సీఐఆర్ఎఫ్ డిమాండ్
- మోహన్ భగవత్ అమెరికా పర్యటనకు ముందు ప్రతిపాదన
- ఆర్ఎస్ఎస్ నేతలకు దౌత్య మర్యాదలు వద్దన్న కమిషన్
- మత స్వేచ్ఛ ఉల్లంఘనలపై ఆర్ఎస్ఎస్‌పై ఆరోపణలు
- గతంలోనూ భారత్‌పై యూఎస్సీఐఆర్ఎఫ్ తీవ్ర నివేదిక

# జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదు



మాజీ సీఎం జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు
ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదంటూ ఎద్దేవా
గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ వేయకపోవడానికి ఇదే కారణం
అసెంబ్లీ చర్చ నుంచి జగన్ పారిపోతున్నారని ఆరోపణ
సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లోకేశ్ పోస్ట్

## సీబీఎస్ఈ 3 భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

- ప్రణాళికను పునఃపరిశీలించాలని బోర్డుకు ఆదేశం
- మూడు భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు అభ్యంతరం
- ఈ విధానం అమలుపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశం

మూడు భాష విద్యార్థులపై అదనపు భారాన్ని మోపడమే అవుతుందన్న ధర్మాసనం



# విద్యార్థుల కంటే మంత్రుల కుక్కలకే మెరుగైన సౌకర్యాలు

మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ కన్వీనర్ అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు దయనీయ స్థితిలో ఉన్నాయని, విద్యార్థుల కంటే మంత్రుల కుక్కలకే మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయని ఆయన ఆరోపించారు. గత వారం 'స్కూల్ ఠీక్ కరో' (ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచండి) అనే ప్రచారాన్ని ప్రారంభించిన దీప్కే బృందం, తాజాగా లాతూర్ జిల్లాలోని ఓ పాఠశాలను సందర్శించింది. ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పాఠశాలల దుస్థితికి ప్రజాప్రతినిధులు, మంత్రులే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. అనేక పాఠశాలల్లో సరైన తరగతి గదులు, బెంచీలు, మరుగుదొడ్లు, సురక్షితమైన రహదారి సౌకర్యాలు వంటి కనీస వసతులు కూడా లేవని విమర్శించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల పట్ల జంతువుల కంటే హీనంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు.

"ఇది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయం. రాజకీయ నాయకులు విద్యార్థుల కోసం ఏమీ చేయనప్పుడు, ప్రజలు వారికి ఎందుకు ఓటు వేయాలి? కేవలం హెలికాప్టర్లలో తిరగడానికే ప్రజలు వారికి ఓట్లు వేస్తారా? తమ పిల్లలు ఎలాంటి పరిస్థితుల్లో చదువుకుంటున్నారో ప్రజలు గమనించాలి. ఈ మంత్రుల కుక్కలకు కూడా దీనికంటే మెరుగైన సౌకర్యాలు ఉంటాయి. ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా సరే, తమ గ్రామానికి వచ్చే నాయకులతో విద్య కోసం కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేయాలి. విద్య కోసం పని చేసేంత వరకు ఓట్ల కోసం మా ఇంటి గుమ్మం వద్దకు రావద్దని వారికి తేల్చి చెప్పండి. రాజకీయాల కోసం మనం కుల, మతాల జెండాలు పట్టుకుని



ఇళ్ల నుంచి బయటకు వస్తాం. అదే విధంగా, మన పిల్లల పాఠశాలల కోసం కూడా మనం బయటకు రావాలి. వీరు ఎప్పుడూ మతం ప్రమాదంలో ఉందని చెబుతుంటారు. ఇన్ని ఏళ్లలో అంతం కాని మతం, మీ హయాంలోనే అంతమైపోతుందా? మతం ఎక్కడికీ పోదు, కానీ పిల్లల భవిష్యత్తు మాత్రం దెబ్బతినవచ్చు."

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోవడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని దీప్కే కోరారు. అనేక ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడంలో సర్కార్? విఫలమైందని దీప్కే ఆరోపించారు. "పాఠశాలల పరిస్థితి చూస్తుంటే విద్యాశాఖ మంత్రి ఆ పదవిలో కొనసాగకూడదని నాకు అనిపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచాల్సిన ఆవసరాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలంటే, మంత్రులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ఈ పాఠశాలల్లోనే చదివించాలి. వర్షం కారే రేకుల పైకప్పులు, సరిపడా బెంచీలు లేని పాఠశాలల్లో విద్యార్థులు ఇంకా చదువుకుంటున్నారు. పదేళ్లలోనూ ఈ కనీస సమస్యలను పరిష్కరించలేకపోతే, ప్రభుత్వం ఏం సాధించిందో వివరించాలి." అని ఆయన అన్నారు.

జబ్రీ బృందం ఇంతకుముందు తనిఖీ చేసిన పాఠశాలలో అపరిశుభ్రమైన పరిస్థితులపై కూడా దీప్కే ఆందోళన వ్యక్తం చేశారు. ఆవరణలో పేరుకుపోయిన పనికిరాని వస్తువులు, చెత్తతో పాములు రావడానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించాయని ఆరోపించారు. పాఠశాలల్లో పాముకాటు వల్ల పిల్లలు మరణించినట్లు వస్తున్న వార్తలను ప్రస్తావిస్తూ, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఇలాంటి ఘటనలు రుజువు చేస్తున్నాయన్నారు. జబ్రీ తనిఖీల కారణంగా అధికారులు పాఠశాలల్లో కొన్ని పనులు చేపట్టడం ప్రారంభించారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ప్రజల భాగస్వామ్యం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో చీజుజు పేపర్ లీక్ కేసుపై జరుగుతున్న జదీ× దర్యాప్తు గురించి దీప్కే స్పందించారు. ఈ దర్యాప్తు కేవలం కింది స్థాయి నిందితులపైనే దృష్టి సారిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. అదే సమయంలో పెద్ద వ్యక్తులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. "వ్యవస్థలోని ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా ఇలాంటి ఘటన జరిగిందని నమ్మడం కష్టం. కేవలం కొందరు కింది స్థాయి వ్యక్తులను అరెస్టు చేసి చర్యలు తీసుకున్నామని చెప్పుకోవడం సరిపోదు." అని ఆయన అన్నారు. జెన్? జీ ఆందోళనలను ప్రస్తావిస్తూ 2029 ఎన్నికల నాటికి యువత ఒక బలమైన ఓటర్ల శక్తిగా మారుతారని, రాజకీయ పార్టీలు వారి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు.

# దసరాలో లోకల్ సందడి



**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో భారీ ఎన్నికల సమరానికి తెరలేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యంత వేగంగా అడుగులు వేస్తోంది. బీసీ రిజర్వేషన్ల సమగ్ర అధ్యయనం కోసం వేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చింది. అయితే ఆ నివేదికలో సిఫారసు చేసిన దాని కన్నా ఎక్కువగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరోవైపు సెప్టెంబర్ మొదటి వారంలోనే వార్డుల వారీగా తుది ఫొటో ఓటర్ల జాబితాలను ప్రచురించాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించడంతో కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. అంతా అనుకున్నట్లు సాగితే సెప్టెంబర్ చివరి వారం నుంచి అక్టోబర్ నెలల మధ్యలో ఏపీ అంతటా స్థానిక ఎన్నికల హడావుడి రావడం ఖాయంగా కనిపిస్తోందిఈసారి ఎన్నికల నిర్వహణలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఓటర్ల జాబితా ఎంపిక. ఓటర్ల జాబితా సవరణ సుదీర్ఘ ప్రక్రియ వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యం కాకుండా ఉండేందుకు 2025 నాటి స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లాలని ఎస్ఈసీ వ్యూహాత్మకంగా నిర్ణయించింది. పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ, సవరణలతో పాటు ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ను మించి దాదాపు 34% వరకు బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ సాంకేతిక, పరిపాలనా ముందడుగులు పరిశీలిస్తే ఎన్నికలను మళ్లీ వాయిదా వేసే ఉద్దేశంలో ప్రభుత్వం లేదని స్పష్టమవుతోంది.కూటమి ప్రభుత్వానికి ఈ స్థానిక ఎన్నికలు తమ రెండు సంవత్సరాల పరిపాలనా పనితీరుకు, ప్రజాదరణకు మొదటి అధికారిక టెస్ట్ లాంటివి . సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన భారీ విజయం తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూల వేవ్ ఉండటం సహజం. మరోవైపు, పరాజయం నుంచి బయటపడే ప్రయత్నం చేస్తున్న వైఎస్సార్ సీపీకి ఈ స్థానిక సమరం ఊపిరి పీల్చుకునే అత్యంత కీలకమైన వేదిక. ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న వైసీపీ, స్థానిక సంస్థల ద్వారా క్షేత్రస్థాయి క్యాడర్‌లో మళ్లీ ఉత్సాహం నింపాలని భావిస్తోంది. గత ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధుల బలంతో పాటు,వైసీపీ శ్రేణులు కనీసం వార్డు, పంచాయతీ స్థాయిలో పట్టు నిలుపుకోగలిగితే పార్టీకి కొత్త పునాది లభిస్తుంది. అందువల్లే, ప్రభుత్వం ఎంత వేగంగా ఎన్నికలకు వెళ్లినా వైసీపీ కూడా వెనకడుగు వేయకుండా పోరుకు సిద్ధమవుతోంది.ఎన్నికల వ్యూహాల పరంగా చూస్తే.. స్థానిక పోరులో పార్టీ గుర్తుపై జరిగే మున్సిపాలిటీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ పోల్స్ ఒకెత్తయితే, పార్టీ గుర్తులేని ఎన్నికలు మరొకెత్తు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లో ఉండే పాత కక్షలు, వర్గపోరు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ రకమైన రాజకీయ సమీకరణాల్లో అధికార కూటమి మధ్య సీట్ల సర్దుబాటు కొన్ని చోట్ల క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య సమన్వయ పరీక్షగా మారే ప్రమాదం కూడా ఉంది. దీన్ని వైకాపా తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేసే అవకాశం లేకపోలేదు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పూర్తి రాజకీయ వేడిని నింపబోతున్నాయి. పొలిటికల్ అట్మాస్ఫియర్ అంతా గ్రామ సర్పంచ్ నుండి మున్సిపల్ ఛైర్మన్ల దాకా ఆశావాహుల హడావుడితో మారబోతోంది. ఒకవైపు ప్రభుత్వం తన ఆధిపత్యాన్ని దిగువ స్థాయి దాకా విస్తరించాలని భావిస్తుంటే, మరోవైపు ఉనికి చాటుకోవడానికి వైసీపీ పోరాడుతోంది. కాబట్టి రాబోయే రెండు నెలలు ఏపీ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యల చుట్టూ తిరిగే ఓట్ల పోరాటం అత్యంత ఉత్కంఠభరితంగా సాగడం ఖాయం

# నిన్న నల్గొండ... ఇవాళ వరంగల్... కాంగ్రెస్‌లో కల్లోలం

**హైదరాబాద్ :** లంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాం శమయ్యాయి. అధికార కాంగ్రెస్‌లో అంతర్గత ముసలం రోజు రోజుకూ ముదురుతోంది. ఒకవైపు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేస్తున్నారు. మొన్నటి వరకు మంత్రి పదవి కోసం ప్రయత్నించాడు. విఫలం కావడంతో తిరుగుబాట పట్టారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా పరకాల జరిగిన బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలు మరోమారు చర్చనీయాంశమయ్యాయి. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించాయి. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయించాలని, ఆయనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఇవి తన మంత్రివర్గ సహచరురాలు కొండా సురేఖకు షాక్ ఇచ్చాయి. పరకాల సీటు తన కూతురుకు ఇప్పించాలని మంత్రి కంటున్న కలలు కల్లలయ్యాయి.ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా సురేఖకు, ఇతర ఎమ్మెల్యేలకు మధ్య సఖ్యత కొరవడింది. కొండాపై ఇటీవలే ఉమ్మడి జిల్లా నేతలు సీఎంకు, పీసీసీ చీఫ్‌కు ఫిర్యాదు చేశారు. కొండా మురళి అరాచకాలనూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో పరకాల సభలో రేవంత్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషిని ప్రశంసించారు. ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన పనులను గుర్తు చేస్తూ, వచ్చే ఎన్నికల్లో కూడా ఆయననే గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఇది సాధారణ ప్రోత్సాహం కాకుండా, స్పష్టమైన రాజకీయ సంకేతం. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా, సీఎం స్థాయిలో ఇలా పేరు తీసుకుని మాట్లాడటం అరుదు. దీంతో పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్‌రెడ్డికి అధికార పార్టీలో బలమైన మద్దతు ఉన్నట్లు స్పష్టమైంది.మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి గత కొన్ని నెలలుగా తమ కుమార్తె సుష్మితను పరకాల నుంచి బరిలోకి దించాలని ప్రయత్నాలు చేస్తున్నారు.



కుటుంబం పరకాలను తమ రాజకీయ కంచుకోటగా భావిస్తూ, సుష్మితను తదుపరి తరం నాయకురాలిగా నిలబెట్టాలని చూస్తున్నారు. గతంలో కూడా సురేఖ పరకాల నుంచి పోటీ చేసిన నేపథ్యం ఉంది. కానీ సీఎం నేరుగా ప్రస్తుత ఎమ్మెల్యే పేరు చెప్పి మద్దతు తెలపడంతో కొండా కుటుంబం ఆశలు ఆవిరయ్యాయి. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, సీఎం ఉమ్మడి వరంగల్ పర్యటనలో కొండా సురేఖ?మురళి దంపతులు హాజరు కాలేదు. మేడారం నుంచి పరకాల వరకు జరిగిన కార్యక్రమాల్లో వారు కనిపించకపోవడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సమతుల్యతను సూచిస్తోంది. సీఎం స్థానిక ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇస్తూ, కుటుంబ రాజకీయాలకు దూరంగా ఉండాలనే సందేశం ఇచ్చినట్లు కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి బలమైన స్థానిక నాయకుడిగా ఉన్నారు. ఆయనను కొనసాగించడం ద్వారా పార్టీలో స్థిరత్వం కాపాడుకోవాలని సీఎం భావించి ఉండవచ్చు. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. టిక్కెట్ పంపిణీ అధికారికంగా జరగాల్సి ఉంది. కొండా కుటుంబం ఇప్పుడు ఎలా స్పందిస్తుందో, సుష్మిత ఏమి చేస్తారో చూడాలి. పార్టీలోని ఇతర నాయకులు కూడా ఈ సంకేతాన్ని గమనిస్తూ ఉంటారు.మొత్తంగా చూస్తే పరకాల సభ ద్వారా కొండా కుటుంబం పెద్ద అండ కోల్పోయినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే సురేఖ పనితీరుపై సీఎం అసంతృప్తిగా ఉన్నారు. ఆమెకే వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తారా లేదా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు ఆమెతోపాటు ఆమె కుటుంబానికి షాక్ ఇచ్చారు. సీఎం స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది.

## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు..



ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని అమెరికాకు చెందిన మత స్వేచ్ఛల కమిషన్ (యూఎస్సీఐఆర్ఎఫ్) డిమాండ్ చేసింది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ నెల 29న న్యూయార్క్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. భగవత్‌తో పాటు ఆర్ఎస్ఎస్ నేతలకు అమెరికా ప్రభుత్వం ఉన్నత స్థాయి దౌత్య మర్యాదలు ఇవ్వొద్దని కమిషన్ సభ్యులు కోరారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన అనుబంధ సంస్థలు భారత్‌లో మైనారిటీలపై దాడులకు పాల్పడ్డాయని యూఎస్సీఐఆర్ఎఫ్ ఛైర్మన్ ఆసిఫ్ మహమూద్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఆర్ఎస్ఎస్ సభ్యుడేనని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలపై ఆంక్షలు విధించాలని కమిషనర్ జీన్ మిల్స్ సూచించారు. మత స్వేచ్ఛ ఉల్లంఘనలకు బాధ్యులైన ఆర్ఎస్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. మార్చిలో విడుదల చేసిన వార్షిక నివేదికలోనూ భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన యూఎస్సీఐఆర్ఎఫ్.. ఆర్ఎస్ఎస్, రా వంటి సంస్థలపై ఆంక్షలు విధించాలని సిఫార్సు చేసింది. అయితే యూఎస్సీఐఆర్ఎఫ్ ఆరోపణలను భారత్ గతంలోనే ఖండించింది. భారత్‌పై వక్రీకరించిన, ఏకపక్ష చిత్రాన్ని ఆ సంస్థ చూపుతోందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అనుమానాస్పద వర్గాలు, భావజాల కథనాల ఆధారంగా యూఎస్సీఐఆర్ఎఫ్ నివేదికలు తయారవుతున్నాయని విమర్శించింది. భారత బహుళత్వ సమాజంపై తప్పుడు ముద్ర వేసేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అమెరికాలో హిందూ దేవాలయాలపై దాడులు, భారతీయులపై పెరుగుతున్న అసహనాన్ని ముందుగా పరిశీలించాలని సూచించారు.

## 'విరాళాల దోపిడీకి రామమందిర ట్రస్ట్ సరిపోలేదా?'




అయోధ్య రామమందిర విరాళల చోరీ, పీఎం కేర్స్ నిధి వినియోగంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నలు లేవనెత్తారు. ౯ావీ జూా=జుూ నిధి, రామమందిర ట్రస్ట్ రెండూ ప్రధాని మోదీ పర్యవేక్షణలోనే ప్రకటించాయని, రెండింటికీ విరాళాలు అందుతాయని ఆయన తెలిపారు. పీఎం కేర్స్ ట్రస్ట్‌లో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ జవాబుదారీతనాన్ని డిమాండ్ చేశారు. ఆ ఏడాదిలో కేవలం రూ. 87.85 లక్షలు మాత్రమే ఖర్చు కాగా, నిధిలో సుమారు రూ. 8,452 కోట్ల ముగింపు నిల్వ ఉందని ఆయన పేర్కొన్నారు. 2024–25లో జరిగిన ఖర్చు నిధి ముగింపు నిల్వలో కేవలం 0.01 శాతం మాత్రమేనని ఖర్గే ఎక్స్? వేదికగా ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల కోసం ఏర్పాటు చేసిన నిధిలో వేల కోట్ల రూపాయలు ఎందుకు మూలుగుతున్నాయని ఆయన ప్రశ్నించారు.

ప్రజా జవాబుదారీతనం లేని ప్రభుత్వ వ్యవస్థనా? విరాళాల దోపిడీకి ఒక రామమందిర ట్రస్ట్ సరిపోలేదా అన్నట్లుగా ఉంది! గుర్తుంచుకోండి మోదీ, మీరే౯ావీ జూా=జుూ నిధిని, రామమందిర ట్రస్ట్‌ను ప్రకటించారు. మీ పర్యవేక్షణలోనే రెండింటికీ విరాళాలు అందుతున్నాయి!" అని అన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి ౯ావీ జూా=జుూ నిధిలో రూ. 8,452 కోట్ల నిల్వ ఉందని ఖర్గే వెల్లడించారు. ఈ క్రమంలోనే నిధికి సంబంధించిన జవాబుదారీ విధానాలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఇది =× (సమాచార హక్కు చట్టం) పరిధిలోకి రాదని, జూా+ ఆడిట్ లేదా పార్లమెంటరీ జవాబుదారీతనానికి లోబడి లేదని ఆయన ఆరోపించారు. 2024–25లో నిధి నిల్వలో చాలా తక్కువ భాగం మాత్రమే ఖర్చయినప్పటికీ, అత్యవసర నిధిలో వేల కోట్లు ఎందుకు పోగుచేస్తున్నారని, దాని వెనుక ఉన్న కారణం ఏంటని ఖర్గే ప్రశ్నించారు.

**నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చు : ఖర్గే**

"ప్రధానమంత్రి ఈ ట్రస్ట్‌కు చైర్మన్‌గా ఉన్నారు. రక్షణ, హోం, ఆర్థిక శాఖ మంత్రులు దీనికి ట్రస్టీలుగా ఉన్నారు. ఇది జూ= (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులు, పన్ను మినహాయింపు పొందే విరాళాలను స్వీకరిస్తుంది. ప్రధానమంత్రి పేరుతో ఉన్న ఈ నిధి సాధారణ ప్రజా పరిశీలన విధానాల పరిధిలోకి ఎందుకు రాకుండా ఉందో వివరించాలి. ప్రధానమంత్రి పేరుతో ఉన్న నిధి సాధారణ ప్రజా పరిశీలన విధానాలకు ఎందుకు అతీతంగా ఉంది? 2024–25 ఆర్థిక సంవత్సరంలో అందుబాటులో ఉన్న నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చయినప్పుడు, వేల కోట్ల రూపాయల అత్యవసర నిధిని పోగుచేయడంలో ఉన్న ఉద్దేశం ఏంటి?" అని ఖర్గే ప్రశ్నించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చిన వడ్డీతో పాటు, స్వదేశీ, విదేశీ విరాళాలు కూడా ఈ నిధికి సమకూరాయని ఖర్గే వెల్లడించారు.

**పీఎం కేర్స్ ఫండ్ ఏంటి?**

కొవిడ్–19 మహమ్మారి వంటి అత్యవసర, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడానికి, అలాగే బాధితులకు ఉపశమనం కల్పించడానికి ఒక ప్రత్యేక ప్రజా స్వచ్ఛంద ట్రస్ట్‌గా 'ప్రధానమంత్రి సిటిజన్ అసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఇన్ ఎమర్జెన్సీ సిట్యుయేషన్స్ ఫండ్' (౯ావీ జూా=జుూ ఖీబఅఎ) ఏర్పాటు చేశారు. 2020 మార్చి 27న ఢిల్లీలో 'రిజిస్ట్రేషన్ చట్టం–1908' కింద అధికారికంగా ఈ ట్రస్ట్ నమోదైంది. జాతీయ సంక్షోభ సమయాల్లో విరాళాలను స్వీకరించడానికి, సహాయాన్ని అందించడానికి ఒక కేంద్రీకృత వ్యవస్థగా ఇది పనిచేస్తుంది.

## సీబీఎస్ఈ 3 భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

సీబీఎస్ఈ పాఠశాలల్లో మూడు భాషల విధానం అమలు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జాతీయ విద్యా విధానం (చీజూ 2020) అమలును తాము వ్యతిరేకించడం లేదని, అయితే దీనిని అమలు చేసే క్రమంలో విద్యార్థులపై అనవసర ఒత్తిడి పడకూడదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ విధానం యొక్క ఆచరణాత్మక అమలుపై మరోసారి సమగ్రంగా అధ్యయనం చేయాలని బోర్డును ఆదేశించింది.

**ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు లేవనెత్తిన ప్రధానాంశాలు:**

ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 10వ తరగతి వచ్చేసరికి మూడో భాషలో కూడా తప్పనిసరిగా బోర్డు పరీక్ష రాయాల్సి రావడం వారిపై అదనపు భారాన్ని మోపడమే అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ప్రస్తుత 6వ తరగతి విద్యార్థులకు ఈ మూడో భాష బోర్డు పరీక్ష నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అంతేకాకుండా, ఈ విధానాన్ని అసలు 6వ తరగతి నుంచి ప్రారంభించాలా లేక ప్రాథమిక స్థాయిలోనే 3 లేదా 4వ తరగతి నుంచే అమలు చేయాలా అనే విషయాన్ని కూడా పునరాలోచించాలని స్పష్టం చేసింది. పాఠశాలల్లో సరిపడా అర్హత కలిగిన ఉపాధ్యాయుల లభ్యత, పాఠ్యపుస్తకాలు, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీని ధర్మాసనం ఆదేశించింది. విద్యార్థులు ఇన్నాళ్లుగా చదువుతున్న విదేశీ భాషల కాంబినేషన్ దెబ్బతినకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపింది.

# దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు

-మొదటిపేజీ తరువాయి

పరస్పర సహకారం సాధించటమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్‌ను అభివద్ధి చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అమరావతి--బెంగళూరు--చెన్నై నగరాలను అనుసంధానించే ఈ మార్గం మూడు రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం ఇస్తుందని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టుల ఏర్పాటు, దక్షిణ గ్రిడ్‌ను జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం చేయడం, యూనివర్సిటీలు, ఇతర స్కిల్లింగ్ సంస్థలతో కలిసి సంయుక్త నైపుణ్యాభివద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రకతి విపత్తుల సమయంలో ఏ రాష్ట్రం ఒంటరిగా ఉండకుండా పరస్పర సహాయానికి ప్రత్యేక విపత్తు నిర్వహణ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించారు. దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉత్తర భారతదేశంలోని ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం, మైసూరు వంటి ప్రాంతాలను వారణాసి, అయోధ్య, చార్ ధామ్ ప్రాంతాలతో అనుసంధానించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం కల్పించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిపాదన చేశారు. దేశ స్థూల ఉత్పత్తిలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా ప్రస్తుతం 31 శాతంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ 30--35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్లు తమిళనాడు 2.6, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని సమష్టిగా దక్షిణ భారత్ లోని రాష్ట్రాలన్నీ 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలను చంద్రబాబు సమావేశం దష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు గడిచినా షెడ్యూల్ 9, 10లోని సంస్థల విభజన పూర్తికాలేదని పేర్కొన్నారు. ఆస్తులు, అప్పులు, సంస్థల విషయంలో సమ న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 66 కింద ఉన్న అంశాలపై కేంద్ర నిర్ణయం కోసం గడచిన 9 ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని అన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 56లోని సమస్యలు, వనరుల లోటు, ఆర్థిక భారానికి సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. ఏపీ అభివద్ధిలో కేంద్రం అందిస్తున్న సహకారానికి చంద్రబాబు కతజ్ఞతలు తెలిపారు. హామీ ఇచ్చిన 11 జాతీయ సంస్థల్లో 10 ఇప్పటికే ఏర్పాటు కావడం సంతోషదాయకమని అన్నారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి నిర్మాణంలో కేంద్ర సహకారం కీలకమన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నీటి వనరులు, పచ్చదనం, జీవన ప్రమాణాలు, కనెక్టివిటీ, ఆర్థిక అవకాశాలను దష్టిలో ఉంచుకుని నూతన రాజధాని నిర్మాణం చేస్తున్నామని సీఎం వివరించారు. చట్టంలోని షెడ్యూల్--13 కింద ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. విశాఖ--చెన్నై పారిశ్రామిక కారిడార్, మూడు విమానాశ్రయాల అభివద్ధి, కొత్త రాజధానికి రైలు అనుసంధానం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. దుగరాజపట్నం పోర్టు, బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు, కడపలోని జిందాల్ స్టీల్ కు రైలు అనుసంధానంపై అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేరళ సీఎం వి.డి. సతీషన్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాష్ నాథన్, అండమాన్ నికోబార్ లెఫ్టినెంట్ గవర్నర్ అడ్మిరల్ డి.కె.జోషి సహా ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.




# రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

-మొదటిపేజీ తరువాయి

కేరళ వి.డి.సతీశన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కృష్ణా జలాల వాడకానికి అనుమతించాలి: కర్ణాటక సీఎం**

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013లో కృష్ణా జలాల పంపిణీపై తీర్పును ప్రకటించగా, ఇంకా ఆ తీర్పును నోటిఫై చేయలేదని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. 10 నిమిషాల్లో జరగాల్సిన పని 13 ఏళ్లు గడిచినా పరిష్కారం కాలేదని, ట్రిబ్యునల్ తీర్పును నొటిఫై చేయకపోయినా..ఆ తీర్పులో జరిపిన కేటాయింపుల ఆధారంగా కృష్ణా జలాలను వాడుకోవడానికి అనుమతించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీటి కేటాయింపులు లేకుండా తెలంగాణ నిర్మిస్తున్న పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకోవాలని ఆయన కోరగా చర్చలతో ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని అమిత్‌షా సూచించారు.



**పోలవరం నుంచే గోదావరి--కావేరి అనుసంధానం**

పోలవరం ప్రాజెక్టు నుంచే గోదావరి--కావేరి అనుసంధానం చేపట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు వివాదాన్ని పరిష్కరించుకోవాలని కేంద్ర మంత్రి అమిత్ షా సూచించగా అన్ని ప్రాజెక్టులపై చర్చించి ఏకాభిప్రాయానికి వద్దామని చంద్రబాబు సూచించారు. పాలమూరు--రంగారెడ్డి, తుమ్మిడిహెట్టి, గోదావరి--కావేరి అనుసంధానం ప్రాజెక్టులతోపాటు బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేసే అంశంపై సెప్టెంబర్‌లో ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని ఈ సందర్భంగా అమిత్ షా ప్రకటించారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

**ఏపీ--తెలంగాణ విభజన అంశాలపై..**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తులు, అప్పుల విభజన, ఇతర పెండింగ్ సమస్యలను కేంద్ర హోంశాఖ సంప్రదింపులతో త్వరలోనే పరిష్కరించుకోవడానికి రెండు రాష్ట్రాల ప్రతినిధులు సమ్మతించారు.

# కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలు

**విజయవాడ :** ఏపీలో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు ఏపీ ప్రభుత్వం బుధవారం నాడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలంటూ జీవో జారీ చేసింది. దాంతో ఏపీలో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 87 మునిసిపాలిటీ పాలక వర్గాల గడువు ఇప్పటికే పూర్తయింది. మరో 13 పాలకవర్గాల గడువు నవంబర్‌తో ముగియనుందని అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు నిర్వహణకుగానూ ఏపీ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘంతో సమన్వయం చేసుకుంటోంది.కోర్టు కేసుల కారణంగా రాష్ట్రంలోని మరో 23 మున్సిపాలిటీలో ఎన్నికలు వాయిదా వేశారు. అర్బన్ మున్సిపాలిటీలు, పట్టణాల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్‌తోనే ఎన్నికలు నిర్వహించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఇటీవల ఆమోదించిన బీసీ రిసర్వేషన్‌లు అమలు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేక సమగ్ర సవరణ తుది జాబితాలతో కాకుండా 2025 నాటి ఓటర్ల జాబితాల ఆధారంగానే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. అక్టోబరు 3న తుది జాబితాలు విడుదలయ్యే వరకు వేచి ఉంటే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరులోనే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తుండటంతో, ఓటర్ల జాబితాల రూపకల్పనకు ాఇఅ నోటిఫికేషన్ జారీ చేసింది. మున్సిపాలిటీల్లో సెప్టెంబర్ 3 నాటికి, పంచాయతీల్లో ఆగస్టు 17 నాటికి ఓటర్ల జాబితాల ప్రచురణ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల ప్రక్రియను ఆగస్టు 21 నుంచి 31 వరకు పూర్తి చేయనున్నారు. అదనపు బ్యాలెట్ బాక్సుల సేకరణతో పాటు 45 రోజుల్లోగా సిబ్బంది శిక్షణ ప్రక్రియను పూర్తి చేసేలా ఈసీ ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది.

**1986 తర్వాత డైరెక్ట్‌ఎలక్షన్స్**

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు 4వ సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. దీనిద్వారా రాష్ట్రంలో మేయర్, మున్సిపల్ చైర్మన్‌ల ఎంపికకు ఇకపై ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం లభించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న పరోక్ష ఎన్నికల విధానంలో మార్పులు తీసుకువస్తూ ప్రభుత్వం ఈ చట్ట సవరణను చేపట్టింది. ఈ బిల్లును పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ బుధవారం నాడు సభలో ప్రవేశపెట్టారు. శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల విధానానికి సంబంధించి కొన్ని చారిత్రక అంశాలను వెల్లడించారు. 1986 వరకు పరోక్ష ఎన్నికలు జరగగా, ఆ తర్వాత 1986 నుంచి 2005 వరకు ప్రత్యక్ష ఎన్నికల విధానం అమల్లో ఉండేదని గుర్తుచేశారు. అయితే 2005 నుంచి పరోక్ష ఎన్నికలు సాగుతున్నాయని, ప్రస్తుత సవరణ ద్వారా మళ్లీ ప్రత్యక్ష ఎన్నికల విధానానికి అవకాశం వచ్చిందన్నారు. ప్రజలు నేరుగా తమ నాయకుడిని ఎన్నుకోవడం వల్ల ఆ పదవుల్లో ఉన్నవారికి నమ్మకమైన ప్రజామోదం లభిస్తుందన్నారు. కౌన్సిలర్లు లేదా కార్పొరేటర్లపై ఆధారపడాల్సిన అవసరం ఉండకపోవడం వల్ల మేయర్, చైర్మన్లపై వారి అనవసర ప్రభావం ఉండదని స్పష్టం చేశారు.ఈ విధానం వల్ల వేగవంతమైన నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం దక్కుతుందని, నగరాలు, పట్టణాలలో అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేయవచ్చని మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, ప్రజా రవాణా, వ్యర్థాల నిర్వహణ, పట్టణ ప్రణాళిక వంటి మౌలిక వసతుల కల్పనలో దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం సాధ్యమవుతుంది అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలతో మెరుగైన సమన్వయం సాధించి అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ఇది తోడ్పడుతుందని చెప్పారు.నగరాలు, పట్టణాల్లో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు పరిశ్రమలు, పర్యాటక రంగాలను ప్రోత్సహించేందుకు ప్రత్యక్షంగా ఎన్నికైన మేయర్ లేదా చైర్మన్‌కు పూర్తి వెసులుబాటు ఉంటుందని మంత్రి నారాయణ వివరించారు. ప్రత్యక్ష ఎన్నికల వల్ల అనవసర రాజకీయ ప్రభావం తగ్గి, ప్రజల నుంచి నేరుగా ఎన్నికైన నేతలు పట్టణాభివృద్ధిపైనే ప్రధానంగా దృష్టి సారిస్తుందన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సానుకూల ప్రయోజనాలన్నింటినీ దృష్టిలో ఉంచుకునే చట్ట సవరణ తెచ్చామని వివరించడంతో, బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. దాంతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక ప్రత్యక్ష ఎన్నికల విధానంలో జరగనుంది.



## లోకేష్ రాజీనామా చేయాల్సిందే!

-మొదటిపేజీ తరువాయి

వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై ప్రశ్నిస్తే కూటమి ప్రభుత్వం గింజుకుంటోందే తప్ప.. తప్పును ఒప్పుకునే పరిస్థితిలో లేదని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. డీఎస్సీ అక్రమాలపై వైయస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుండటంతోనే తమ హయాంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్--1 నియామకాలపై కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని ధ్వజమెత్తారు. డీఎస్సీ, గ్రూప్--1 వ్యవహారాల్లో వాస్తవాలు, అధికారిక రికార్డులు, కోర్టు ఆదేశాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ అంశాలపై ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. జగన్ మోహన్ రెడ్డి ఏమన్నారంటే.. ఈరోజు ప్రధానంగా డీఎస్సీ అంశంపై మాట్లాడుతున్నాను. ఈ అంశంపై ఇటీవల అసెంబ్లీలో సుదీర్ఘమైన అబద్ధాలతో కూడిన ప్రసంగాలు చేశారు. వాటికి సమగ్రంగా సాక్ష్యాలు, ఆధారాలతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.' "పరీక్ష ప్రశ్నల తయారీకి ఒక వ్యక్తినే పెట్టారు. పరీక్ష నిర్వహణ కార్యక్రమాన్ని కూడా అదే వ్యక్తికి అప్పగించారు. ఏపీ డీఎస్సీ నియామకాల చరిత్రలో, ఏపీ పీఎస్సీ నియామకాల చరిత్రలో ఈ రెండు బాధ్యతలను ఒకే వ్యక్తికి అప్పగించిన సందర్భం ఇంతవరకు లేదు. ఇలా చేయడం లీకేజీకి స్వయంగా ద్వారాలు తెరిచినట్టే." "డిజిటల్ మూల్యాంకనాన్ని హైకోర్టు ఆదేశాల మేరకు పక్కన పెట్టారు. మాన్యువల్ మూల్యాంకనం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే ఇంటర్వ్యూలు నిర్వహించి రిక్రూట్‌మెంట్ పూర్తి చేశారు. 165 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. నాలుగేళ్లుగా వాళ్లు ఉద్యోగాలు చేస్తున్నారు. ఇప్పుడు నాలుగేళ్ల తర్వాత మళ్లీ వాళ్లపై విషప్రచారం చేస్తున్నారు."
"టీవీ ఫుటేజీలు ఉన్నాయి. కేంద్ర ఫోరెన్సిక్ ప్రయోగశాల నివేదికలు ఉన్నాయి. సిట్ నివేదిక ఉంది. ఎగ్జామినర్లను విచారించారు. వారితో చేతిరాత పరీక్షలు కూడా నిర్వహించారు. ఓఎంఆర్ మూల్యాంకన స్లిప్పుల్లో మార్పులు, చేర్పులు లేవు. జవాబు పత్రాల్లో కూడా మార్పులు జరగలేదు. అలాంటప్పుడు డీఎస్సీపై ఇంకా ఈ ప్రచారం ఎందుకు?"
"మరింత దిగజారి 2018లో ఏపీపీఎస్సీ గ్రూప్--1 భర్తీపై తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. 163 మంది ఉన్నత ఉద్యోగుల జీవితాలను అతలాకుతలం చేయాలని చంద్రబాబు నాయుడు టార్గెట్‌గా పెట్టుకుని వ్యవహరిస్తున్నారు. దీనికి సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందు పెట్టాల్సిన అవసరం ఉంది."
"2019 ఎన్నికలకు కేవలం 76 రోజుల ముందు గ్రూప్--1 నోటిఫికేషన్ ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వం. ఆ నోటిఫికేషన్ మేము ఇచ్చింది కాదు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ అది." "2019 మే 26న గ్రూప్--1 ప్రిలిమ్స్ పరీక్ష పూర్తయింది. మే 30న మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అంటే మా ప్రభుత్వం రాకముందే ప్రిలిమ్స్ నిర్వహించారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రిలిమ్స్ ఫలితాలను ప్రకటించాం. 2020 డిసెంబర్ 14 నుంచి 20 మధ్య మెయిన్స్ పరీక్ష నిర్వహించాం. ప్రిలిమ్స్‌లో పాస్ అయిన వారికి మెయిన్స్ నిర్వహించడమే మా ప్రభుత్వం చేసింది." "ఫైనల్ ఫలితాల వెల్లడిలో ఏ తప్పూ జరగలేదని చంద్రబాబు ప్రభుత్వమే హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. 2025 నవంబర్ 14న ఆయన ప్రభుత్వంలోని అధికారులు కోర్టుకు అఫిడవిట్ ఇచ్చారు. మరి ఇప్పుడు అదే ప్రభుత్వం మరో రకమైన ప్రచారం ఎందుకు చేస్తోంది?"
"2025 ఏప్రిల్‌లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తూనే ఒక సిట్ వేశారు. కోర్టులో కేసు జరుగుతుండగానే, చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఫిడవిట్లు పడటం మొదలయ్యాయి. ఆ తర్వాత 2026 ఫిబ్రవరి 14న మరో సిట్ వేశారు. మొదటి సిట్‌పై నమ్మకం లేక రెండో సిట్ ఎందుకు? సిట్‌లో ఉండేది ఎవరు? చంద్రబాబు నాయుడు కింద పనిచేసేవారు కాదా?" " హ్యాయ్‌లాండ్‌లో ఏదో జరిగిపోయిందని పదేపదే ప్రచారం చేస్తున్నారు. కానీ హైలాండ్‌లో జరిగిన ప్రక్రియకు ఫైనల్ మూల్యాంకనం, ఎంపిక ప్రక్రియకు ఎలాంటి సంబంధం లేదని అధికారిక పత్రాలు చాలా స్పష్టంగా చెబుతున్నాయి. చంద్రబాబు ప్రభుత్వమే 2025 నవంబర్ 11న హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌ను కూడా చూడాలి." "అరెస్ట్ చేసినట్టుగా, జైలులో పెట్టినట్టుగా, మెజిస్ట్రేట్ ముందు పెట్టినట్టుగా, జడ్జి శిక్ష వేసినట్టుగా అసెంబ్లీలో మాట్లాడుతున్నారు. కానీ వాస్తవం ఏమిటి? తేదీ చూపించండి. 25/08/2025న స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారు. అరెస్ట్ కాదు. మరి అరెస్ట్ చేసినట్టుగా ఈ ప్రచారం ఎందుకు?" "కేంద్ర ప్రభుత్వం 2009 నుంచి ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన వ్యక్తి వివరాలను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేసి ట్రాక్ చేయాలి. అక్కడే 'యెట్ టు బీ అరెస్టెడ్' అనే స్థితి చూపిస్తున్నారు. మరి అరెస్ట్ చేసినట్టుగా అసెంబ్లీలో ఎలా మాట్లాడుతున్నారు? రికార్డుల్లో ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు పెట్టాలి." "డీఎస్సీ అంశంపై చర్చ జరగాలి. లోకేష్ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని చెప్పడానికి వాళ్ల దగ్గర సాక్ష్యాలు, ఆధారాలు ఉంటే సభలో పెట్టాలి. సీబీఐ విచారణ అవసరం లేదని చెప్పడానికి కూడా ఆధారాలతో సిద్ధంగా ఉంటే కౌన్సిల్‌లో చర్చకు రావాలి. కానీ చర్చకు మాత్రం రారు. చర్చ జరగకుండా అడ్డుకుంటున్నారు." "డీఎస్సీ అంశంపై తప్పులు జరిగాయని స్పష్టంగా కనిపిస్తున్నాయి. చర్చకు రారు. సీబీఐ విచారణకు ఆదేశించరు. అలాంటి పరిస్థితుల్లో లోకేష్ రాజీనామా చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ తేటతెల్లంగా కనిపిస్తోంది." జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

## జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదు

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీల మధ్య గల వ్యత్యాసం కూడా తెలియదని, ఆ అజ్ఞానం వల్లే గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు జగన్ పాత ప్రెస్ మీట్ వీడియోను లోకేశ్ గురువారం 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "ఏపీపీఎస్సీ అంటే ఏమిటో తెలియదు, డీఎస్సీ అంటే ఏమిటో తెలియదు. రెండూ ఒకటే అని జగన్ భావిస్తున్నారు" అంటూ లోకేశ్ తన పోస్ట్‌లో ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని నియామక వ్యవస్థలపై జగన్‌కు ఉన్న అవగాహన లోపం వల్లే గత ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీని కూడా నిర్వహించలేకపోయారని విమర్శించారు. ఉద్యోగ నియామకాలపై అసెంబ్లీలో జరిగే చర్చ నుంచి కూడా జగన్ పారిపోతున్నారని ఆక్షేపించారు.
ఏపీపీఎస్సీ (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), డీఎస్సీ (జిల్లా ఎంపిక కమిటీ)... ఈ రెండు వేర్వేరు వ్యవస్థలనే కనీస పరిజ్ఞానం కూడా జగన్‌కు లేదని లోకేశ్ విమర్శించారు.

## బొత్స అనూష పొలిటకల్ ఎంట్రీ...

**విజయనగర్ :** మాజీ మంత్రి, వైసీపీ నేతబొత్స సత్యనారాయణ కుమార్తె అనూష రాజకీయ రంగ ప్రవేశంపై క్లారిటీ వచ్చింది. బుధవారం రోజు మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా తన వారసురాలి రాజకీయ రంగ ప్రవేశంపై బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్య లు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన కుమార్తె అనూష పోటీ చేస్తుందని బొత్స సత్యనారాయణ వెల్లడించారు. విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికల్లో అనూషను బరిలోకి దింపనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ఏ పద్ధతిలో జరిగినా, పోటీ చేయడం పక్కానని క్లారిటీ ఇచ్చారు. దీంతో బొత్స కుటుంబం నుంచి మరో తరం పొలిటికల్ ఎంట్రీకి ముహూర్తం ఖరారైందని రాజకీయ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు బొత్స అనూష వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పటికే అడపాదడపా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ.. పొలిటికల్ ఎంట్రీకి సిద్ధమవుతున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి అనూష బరిలోకి దిగుతూ ఉండటంతో విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికలు ఈసారి మరింత ఆసక్తికరంగా మారాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు, మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర పొలిటిక్స్‌లో బొత్స కుటుంబం సుమారు నాలుగు దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోంది. 1978లో విద్యార్థి నేతగా బొత్స సత్యనారాయణ రాజకీయ ప్రస్థానం మొదలైంది. ఆ తర్వాత విజయనగరం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు అయ్యారు. 1999లో కాంగ్రెస్ తరుపున బొబ్బిలి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత చీపురుపల్లి అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన బొత్స సత్యనారాయణ.. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గాల్లో పనిచేశారు. ఏపీసీసీ అధ్యక్షుడిగానూ వ్యవహరించారు.2014లో రాష్ట్ర విభజన తర్వాత వైసీపీలో చేరిన బొత్స.. జగన్ మంత్రివర్గంలోనూ పనిచేశారు. బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ కూడా రాజకీయాల్లో రాణించారు. రెండుసార్లు విజయనగరం జెడ్పీ ఛైర్ పర్సన్‌గా, ఓసారి విజయనగరం ఎంపీగా వ్యవహరించారు. బొత్స సత్యనారాయణ సోదరుడు బొత్స అప్పలనరసయ్య 2019 ఎన్నికల్లో గజపతినగరం నుంచి వైసీపీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు బొత్స కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వస్తున్న నాలుగో వ్యక్తిగా బొత్స అనూష నిలవనున్నారు.

# కులమతాలకు అతీతంగా బంగారు వరలక్ష్మి కానుక

**లక్కీడ్రాలో గెలిపొందిన 230 మంది మహిళలకు బంగారు రూపులు, పంపిణీ చేసిన కంబాల దంపతులు**

**వెయ్యి మందికి పట్టు చీరలు పంపిణీ**







**కోరుకొండ ఆగస్టు 20 ( మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ రాజానగరం మండల ప్రధాన కేంద్రంలో ఉన్న మాధవి ఫంక్షన్ హాల్ లో రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రెండోవ రోజు రాజానగరం మండలానికి చెందిన నరేంద్రపురం, నందరాడ, సీతారాంపురం, పల్లకడియం,భూపాలపట్నం,ముక్కనాడ,కొత్తవెలుగుబంధ, పాత వెలుగుబంధ గ్రామాలకు సంబంధించి, నిర్వహించిన, బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 లక్కీడ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారీగా మహిళలు, తరలివచ్చి పాల్గొన్నారు. తొలిత కంబాల శ్రీనివాసరావు, దంపతులకు స్థానికులు, పార్టీ నాయకులు, పలు ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కంబాల శ్రీనివాసరావు వారి సతీమణిపద్మావతి దేవి గంగారత్నం దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతంపలికి,వేదమంత్రోచ్చారణలమధ్యఆశీర్వచనాలు అందించారు.అనంతరం వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేకపూజలునిర్వహించిన, కంబాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ,శ్రావణమాసంలో ప్రతి పేద మహిళ ఆనందంగా వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవాలనే సంకల్పంతోనే బంగారు వరలక్ష్మికానుకకార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. భారతీయ జనతా పార్టీలో తాను కార్యకర్తగా సేవ చేశానని, మూడు నెలల క్రితం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1గా నియమించడం జరిగిందన్నారు. బీఎల్ఏ-1 నియామకం అనంతరం 248 మందిబీఎల్ఏ-2లను నియమించి, సర్ ప్రకీయ సమర్థవంతంగానిర్వహించడం జరిగిందన్నారు. ఇటీవలే రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కూడా నియమించడంజరిగిందన్నారు.గత నెల 11వ తేదీ నుంచి పలు గ్రామాలలో దాదాపుగా ఇప్పటి వరకు 85,000 పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం లక్ష పట్టు చీరలు పంపిణీ చేయాలని సంకల్పించడం జరిగిందన్నారు. అలాగే జగ్గంపేట, రాజానగరం రంపచోడవరం నియోజకవర్గలో ఈ ఏడాది 4,000 బంగారు రూపులు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం నిర్వహించిన లక్కీడ్రాలోకులమతాలకతీతంగా గెలిపొందిన 230 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలను కంబాల శ్రీనివాసరావు దంపతులు ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే 1,000 మంది మహిళలకు పట్టు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి అధ్వాన్నం..పట్టించుకోని అధికారులు.!

**గోతులమయంగా మారిన బొర్రా గేటు వలస - కోనాపురం రోడ్డు.**

**అంబులెన్స్ రావడమూ కష్టమే..గ్రామస్థుల ఆవేదన.**







**అనంతగిరి,ఆగస్టు 20 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని కోనాపురం రోడ్డు తీవ్ర అధ్వాన్నంగా మారింది.బొర్రా గేటు వలస నుంచి కోనాపురం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర రహదారి పూర్తిగా కంకర తేలి,పెద్ద పెద్ద గోతులతో దర్శనమిస్తోంది.దీంతో ఈ ప్రాంత ప్రజలు ప్రయాణించాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు.

**వైద్యానికి నోచని గ్రామాలు:**

రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండటంతో కోనాపురం, కోయిటిగూడ,వంట్లమామిడి,చప్పాడి గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఎవరికైనా అనారోగ్యం చేకూరితే కనీసం అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రావడానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొంది. రోగులను,గర్భిణులను ఆసుపత్రికి తరలించాలంటే కాలినడకన మోసుకుంటూ వెళ్లడం మినహా మరో మార్గం లేదని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**భయం భయంగా ప్రయాణం:**

ఈ ఐదు కిలోమీటర్ల పరిధిలో వాహన చోదకులు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది.నిత్యం ఇక్కడి రోడ్డుపై ప్రయాణించే వారు ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నారు.

**స్పందించని పాలకులు,అధికారులు:**

రహదారి సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు,పాలకులకు వినతిపత్రాలు సమర్పించినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి,యుద్ధప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోనాపురం పరిసర గ్రామాల ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

# గూటాల గ్రామానికి చెందిన క్రీడాకారులు బర్ల హాని,జీళ్ల మేఘన లు అండర్--16 విభాగంలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**క్రీడాకారులను ఆమె నివాసంలో శాలువాకప్పి అభినందించిన**

**శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**



**పోలవరం మీ వార్త ఆగస్టు 20** పోలవరం మండలం గూటాల గ్రామానికి చెందిన క్రీడాకారులు బర్ల హాని,జీళ్ల మేఘన లు అండర్--16 విభాగంలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పాపోలు గణపతి రత్తయ్య మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన యువ క్రీడాకారులను గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి క్రీడాకారులను ఆమె నివాసంలో శాలువా కప్పి అభినందించారు. జగదీశ్వరి మాట్లాడుతూ...క్రీడలపై ఆసక్తి, క్రమశిక్షణతో సాధన చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా జాతీయ స్థాయిలో రాణించవచ్చని ఈ ఎంపిక నిరూపించిందని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు. అండర్--16 విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గూటాల గ్రామానికి గర్వకారణమని తెలిపారు.క్రీడాకారుడికి అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆకాంక్షించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అప్పన్నదొర పాఠశాల పి ఈ టి మాస్టర్ మధుకిశోర్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ వెంకట బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల నివారణ దినోత్సవం.

**పెద్దబిడ్డ గిరిజన ఆశ్రమ పాఠశాలలో అవగాహన ర్యాలీ.**



?**అనంతగిరి,ఆగస్టు 20 ( మీ వార్త )**అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని లంగుపర్తి పంచాయతీ పీహెచ్సీ పరిధిలోని పెద్దబిడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 'ప్రపంచ దోమల నివారణ దినోత్సవ' కార్యక్రమాన్ని నిర్వహించారు.లంగుపర్తి పి. హెచ్.సి వైద్యురాలు పూజారి మంజు భార్గవి ఆదేశాల మేరకు పెద్దబిడ్డ,లంగుపర్తి పంచాయతీల్లో ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు హెల్త్ అసిస్టెంట్లు పైడితల్లి,హరిబాబు తెలిపారు.

?ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో పరిసరాల పరిశుభ్రత,దోమల నివారణపై చైతన్య రన్ (ర్యాలీ) నిర్వహించారు.దోమల వల్ల వ్యాపించే మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు,గ్రామస్తులకు అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్యామ్‌సుందర్,ఎల్.బి.ప్రసాద్,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది,విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కీర్తిశేషులు యాతం కాశీ విశ్వనాథం జ్ఞాపకార్థం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్నసమారాధన



**పోలవరం మీ వార్త ఆగస్టు 20** పోలవరం గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద పోలవరం వాస్తవ్యులు కీర్తిశేషులు యాతం కాశీ విశ్వనాథం జ్ఞాపకార్థం ఆయన సతీమణి వరలక్ష్మి ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు పాల్గొని కాశీ విశ్వనాథం సేవలను స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు శ్రీ దత్తాత్రేయ సాయిబాబా వారి కరుణా కటాక్షాలు, దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ మరియు శ్రీ దత్తసాయి సేవా సంఘం సభ్యులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గ అభివృద్ధి పనులపై గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు భేటీ



**పోలవరం మీ వార్త ఆగస్టు 20**
**పోలవరం** నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలోని ఐటీడీఏ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, గిరిజన ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే ఐటీడీఏ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి అంశాలపై కూడా మంత్రి గారితో సవివరంగా చర్చించారు.పోలవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరగా, సంబంధిత అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు. ఈ భేటీ ద్వారా పోలవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభించనుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

## దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలకు సేవా సామ్రాట్ పురస్కారంతో హైదరాబాద్ లో ఘన సత్కారం



**పోలవరం మీ వార్త ఆగస్టు 20** దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సమాజానికి అందించిన పలు సేవలను గుర్తించి హైదరాబాద్ లోనీ జీవన వాహిని చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం వారు మమ్మల్ని సత్కరించడం జరిగినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమం లో దేగపాటి సందీప్, డాక్టర్ డలాయర్ సురేష్ ప్రత్తిపాటి నాగరాజు లు పాల్గొన్నారు. సందర్భంగా దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున మా విశిష్ట దాత డాక్టర్ వై ఎన్ . మూర్తి (తాళ్లపూడి), మంగన్న సర్జికల్ ఁ మెటర్నిటీ నర్సింగ్ హోమ్,అంక బాబు అన్న, ప్రవీణ్ అన్న, జోడాల వెంకటేశ్వరరావు ట్రస్ట్ టీమ్ సభ్యులు, సహకారులు, దాతలు, పత్రికా విలేకరులు మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా మా సేవా కార్యక్రమాలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అందరి ప్రేమ ఆశీస్సులు, ప్రోత్సాహం మరియు సహకారంతో భవిష్యత్తులో కూడా మరింత మంది నిరుపేదలు, దివ్యాంగులు మరియు అవసరంలో ఉన్నవారికి సేవ చేయడానికి దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది.మానవ సేవే మాధవ సేవ" అనే ఆశయంతో మా సేవా ప్రయాణం నిరంతరం కొనసాగుతుంది.

## ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ప్రేమ్ కుమార్



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,** ఆగస్టు, 20అమలాపురం ఆర్టీసీ డిపో నూతన మేనేజర్‌గా టి.ప్రేమ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన, సురక్షితమైన రవాణా సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు.డిపో పరిధిలోని బస్సుల కండిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి,బస్సులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయించి ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.బస్సుల్లో పరిశుభ్రత,నిర్వహణ, సమయపాలనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.అమలాపురం బస్‌స్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని ప్రేమ్ కుమార్ తెలిపారు.ప్రయాణికుల సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని,ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపరచడమే తన లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు డిపో మేనేజర్ గా పని చేసిన డిఎల్ఎన్ శర్మ బదిలీపై విజయనగరం జోనల్ వర్క్ షాప్ కు వెళ్లారు...

# మోడీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు బ్రౌచర్ ఆవిష్కరణ

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,ఆగస్టు, 20** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోడీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి నల్లా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది.
టోర్నమెంట్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను గురువారం అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణ, యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించే కార్యక్రమాలపై నిర్వాహకులతో వారు చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు భవిష్యత్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో కూడా ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను వెలికితీసుకునేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు. టోర్నమెంట్‌లో యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయవచ్చున్నారు. నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు.క్రికెట్ జట్టులు రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నిర్వహణ సభ్యులు ఫణి కుమార్,మొబైల్ నంబర్లు 9652667777,7468881999ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, పట్టణ



బీజేపీ అధ్యక్షులు అయ్యల భాషా, అంబాజీపేట మండల అధ్యక్షులు కురసా ఆంజనేయులు, నల్లా సంజయ్ , అయ్యగారి సుందర్,గోకరకొండ గంగన్న స్వామి, సంసాని రత్నకుమార్, డీవీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాపురంలో పి4 కార్యక్రమం.. 17 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ఏపీ స్పోర్ట్స్ ఆధారిటి డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**పోలవరం మీ వార్త ఆగస్టు 20 పోలవరం** నియోజకవర్గంలోని కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామంలో పి4 కార్యక్రమం కింద రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మాజీ ఏపీడా డైరెక్టర్ గొడవర్తి విద్యాసాగర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో 17 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, వ్యాపార రంగాల్లో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల సాధికారత కోసం తన వంతు బాధ్యతగా ఇప్పటికే పోలవరం నియోజకవర్గంలో 100



మందికి పైగా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది మహిళలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి వారికి అభివృద్ధి అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో



మాజీ సర్పంచ్ గొడవర్తి వెంకటరత్న కుమారి, ఎంపీటీసీలు బాలాజీ, కాగితాల గణపతి, సొసైటీ అధ్యక్షుడు మేని వీరరాజు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు బొమ్మ వెంకటరామయ్య, గంటలయ్య, నాగేష్, మడకం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, యువ ప్రొఫెషనల్ జగదీశ్వర్ రావు, పి4 ప్రతినిధులు సాయిరాజేంద్ర, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించిన కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్





**కోరుకొండ ఆగస్టు 20 ( మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో ఉన్న పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ సూచించారు. విద్యార్థులు ఎదుర్కొనే వివిధ సమస్యలు, చట్టాలపై అవగాహన, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఆయన అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది జీవితంలో ఎంతో కీలకమైనదని, ఈ సమయంలో మంచి అలవాట్లను అలవర్చుకోవడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగాఅందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో సెల్‌ఫోన్, సోషల్ మీడియాను విద్యార్థులు బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయడం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలను ఇతరులతో పంచుకోవడం వంటి చర్యలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై రమేష్ సూచించారు. సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలను పంచుకోకూడదని చెప్పారు. సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా మోసాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా ఈ విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని ఎస్సై రమేష్ హెచ్చరించారు. చెడు స్నేహాలు, తప్పుడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యంతో పాటు కుటుంబం, చదువు, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.
ఎవరైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి ప్రోత్సహిస్తే వెంటనే బాధ్యతాయుతంగా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు తమ స్నేహితుల్లో కూడా మంచి మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.
మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన
విద్యార్థినులు తమ భద్రత విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ సూచించారు. అనంతరం విద్యార్థులు తమకు ఉన్న సందేహాలను ఎస్సై రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు.

## కౌలు రైతుల పంట భీమాకు గడువు పెంపు

తహసీల్దార్ ఎమ్.సునీత

**కోరుకొండ ఆగస్టు 20 ( మీ వార్త ప్రతినిధి ) తూర్పుగోదావరి** ల్లాకోరుకొండమండలంలోని మిగిలి ఉన్న కౌలు రైతులకు పంట బీమా గడువు ఆగస్టు 31 వరకు ప్రభుత్వం పెంచిందని కోరుకొండ తహసీల్దార్ ఎమ్.సునీత పేర్కొన్నారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతోమాట్లాడుతూ.. పంటల సాగులో ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయే రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పంటల బీమా ఎంతో ఉపయోగకరమని, కౌలు రైతులు కూడా పంట బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ఇన్సూరెన్స్ నమోదు గడువును ఆగస్టు 31వ తేదీ వరకు పెంచినట్లు తహసీల్దార్ సునీత వెల్లడించారు. గతంలో వివిధ కారణాలతో నిర్ణీత సమయంలో బీమా నమోదుచేసుకోలేకపోయిన కౌలు రైతులకు ఈ గడువు పెంపుఎంతోప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కౌలు రైతులు తమ పంట వివరాలు, సాగు చేసిన భూమికి సంబంధించిన పత్రాలు, అవసరమైన ఇతర ధ్రువపత్రాలతో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందిని సంప్రదించి బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా నమోదు చేసుకోవాలని కోరారు. పంట బీమా ద్వారా రైతులకు ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, వరదలు, కరువు, తెగుళ్ల తదితర కారణాలతో పంట నష్టపోయిన సందర్భాల్లో నిబంధనల మేరకు పరిహారం పొందే అవకాశం ఉంటుందని,ముఖ్యంగా భూమి యజమానులతో పాటు కౌలు రైతులు కూడా



ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కౌలు రైతులకు పంట బీమా ఎంతో కీలకమని తాసిల్దార్ సునీత పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీలు, బీమా ప్రయోజనాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలుతీసుకుంటున్నారని తెలిపారు.కౌలు రైతులు తమకు అందుబాటులో ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పంట బీమా నమోదు ప్రక్రియను గడువులోగా పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ సునీత విజ్ఞప్తి చేశారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులు, వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

## ఘనంగా 'మానవత శాంతి ర్యాలీ



**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 20 ( మీ వార్త ప్రతినిధి ):**పట్టణం లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన శాంతి ర్యాలీ నిర్వహించారు. ?మండల అధ్యక్షుడు తన్నీరు రామకృష్ణ అధ్యక్షతన, కార్యదర్శి కొరియర్ రమేష్ నిర్వహణలో సాగిన కార్యక్రమం ?ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఆర్‌ఓ స్లీవ జోజి, ఎస్ఐ వీర ప్రసాద్, ఆకుల ధర్మరాజు, అయినాల రమణమూర్తి ?శాంతి సందేశాన్ని చాటుతూ పెద్ద సంఖ్యలో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు, మానవత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 20 ( మీ వార్త ప్రతినిధి ):** పట్టణ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ హెచ్.ఐ.వి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు ఏలూరు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఏలూరు జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డి ఎం హెచ్ ఓ నిర్వహణలో జిల్లా ఎయిడ్స్ మరియు క్షయ లెప్రర్సీ శాఖ అధికారి వారి ప్రోత్సలంతో ఎన్జీవోస్ కార్యనిర్వహణలో జానపద కళా రత్న ఎల్ ఆర్ కృష్ణ బాబు కళాజాత బృందం వారిచే హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మరియు అవగాహనపై వీధి నాటికలు మరియు జానపద నృత్యములు అయ్యబాబోయ్ ఎయిట్ సెంటు భయపడ పోకు రా అవగాహన మనలో ఉంటే మన దరికే రాదు రా అనే నచ్చే గీతం పలువురిని ఆకట్టుకుంది. మరియు యువతరం దేశానికి వారి సేవలు ఎంతో అవసరం యువతి యువకులు మత్తుమందులకు అలవాట ఈ గంజాయి హెరాయిన్ అనేక మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని బలి చేసుకుంటున్నారు ఓ యువత కళ్ళు తే రు ఈ దేశానికి వెన్నెముకలు రైతన్న జై జవాన్ అయితే ఈ దేశాన్ని నడిపించేది యువతీ యువకులే యువతరమా మేలుకో మీ జీవితాన్ని సరిదిద్దుకో తల్లి తండ్రి గురువు దైవం అన్నారు పెద్దలు తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు కురిపించండి గురువును గౌరవించండి మన భారతదేశాన్ని ప్రేమించండి మీ జీవితాలు సరిదిద్దుకొని ఈ దేశానికి మీ సేవలు అందించండి యువతరమా మేలుకో అనే గీతాన్ని పలువురి మనసును ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మరియు పోలీస్ శాఖ వారు కూడా పాల్గొన్నారు. అందరికీ కళాభివందనాలు తెలియజేశారు ఎల్ ఆర్ .కృష్ణ బాబు

## గిరిజన కాఫీ రైతుల పిల్లల స్కాలర్‌షిప్‌లు రూ. 2.50 కోట్లకు పెంచాలి.

శెట్టి రాజు డిమాండ్.

**అనంతగిరి,ఆగస్టు 20 ( మీ వార్త )** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన కాఫీ రైతుల పిల్లల ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్ నిధులను వెంటనే మంజూరు చేయాలని బిజెపి కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత ఆర్థిక సంవత్సరంలో గిరిజన విద్యార్థుల విద్య కోసం ప్రభుత్వం కోటి 35 లక్షల రూపాయలను స్కాలర్‌షిప్‌ల రూపంలో విడుదల చేసిందని గుర్తుచేశారు.అయితే,ప్రస్తుత విద్యాసంవత్సరంలో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య మరియు విద్యా వ్యయాలు పెరిగినందున, ఈ బడ్జెట్‌ను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,ఈ ఏడాది స్కాలర్‌షిప్ నిధులను రెండు కోట్ల 50 లక్షల రూపాయలకు పెంచి,తక్షణమే మంజూరు చేయాలని శెట్టి రాజు డిమాండ్ చేశారు.కాఫీ తోటలపైనే ఆధారపడి జీవిస్తున్న గిరిజన కుటుంబాల పిల్లలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తుందని,వారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడుతుందని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం దీనిపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## దత్తాశ్రమంలో అనఘాష్టమి సందర్భంగా విశేష పూజలు



**మచిలీపట్నం, 20 ఆగస్టు (మీ వార్త ప్రతినిధి)**శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అనఘాష్టమి సందర్భంగా గురువారం ఉదయం 9.30 గంటలకు విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో దత్తాశ్రమంలో శ్రీ దత్తాత్రేయ స్వామివారికి, అనఘాదేవి మాతకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామివారికి, అనఘాదేవి మాతకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, లోకకల్యాణం, ప్రజల సుఖశాంతులు, దేశ సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కార్యాలయ ప్రముఖ్ శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన ఆలయ పూజారి, దత్తాశ్రమ సిబ్బందికి విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళాసంఘాలబలోపేతమే గ్రామాభివృద్ధికి తోడ్పాటు

**సర్ఫ్ ఎడిషనల్ సీఈవో శ్రీరాములు నాయుడు**

**కోరుకొండ ఆగస్టు 20 మీ వార్తప్రతినిధి )** గ్రామాలలో మహిళాసంఘాలుబలోపేతంగా ఉంటేనే గ్రామాభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని సర్ఫ్ ఎడిషనల్ సీఈవో శ్రీరాములు నాయుడు పేర్కొన్నారు.తూర్పుగోదావరి జిల్లా కోరుకొండమండల ప్రధానకేంద్రంసాంబశివనగర్ బీసీ కమ్యూనిటీ హాల్లో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి నగేష్ ఆధ్వర్యంలో జరిగిన శివపార్వతి గ్రామ సంఘం లో గల 36 గ్రూపులతో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్ఫ్ ట్రెడిషనల్ సీఈఓ శ్రీరాములు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ..నిజమైన నిరుపేదలను గుర్తించుటలో గ్రామ సంఘాలకు బాధ్యత ఇవ్వడం వల్ల పారదర్శకమైన ప్రతిఫలాలు వస్తాయని తెలియజేశారు. నిరుపేదలకు సామాజిక బాధ్యత



వహిస్తూ మహిళా సంఘాలే నెల పొదుపులు చేసుకుంటూ నిరుపేదలైన వారికి అండగా నిలిచి ఆదుకోవాలని వివరించారు. అప్పుడేమహిళాసంఘాలకు అర్థంఉంటుందనిసూచించారు. ఈసమావేశంలో తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యం నాయుడు, డిపిఎం ఐ.బి.సంపత్ కుమార్, డిపిఎం బిఎల్ జనార్ధన్ రావు, డిపిఎం ఫైనాన్స్ శ్రీనివాసరావు, డిపిఎం ఎల్ హెచ్ హేమంత్ , స్త్రీ నిధి ఏజీఎం మేరీ, ఉన్నతి ఏపిఎం త్రిమూర్తులు, ఫామ్ ఏపీఎం నాగలక్ష్మి, ఫామ్ ఏపీఎం హేమలత, ఫామ్ ఏపిఎం వెంకట్, ఐ బి ఏ పి ఎం శ్రీనివాసరావు, మండల సమైక్య ప్రతినిధులు, గ్రామ సంఘం సభ్యులు, ఏపీఎం నాగార్జున,ఎల్ సి పద్మారావు, సీసీలు కృష్ణ, రామచక్రం , నాగమణి, అకౌంటెంట్, పలువురు పాల్గొన్నారు.

# హక్కులు సాధించుకోవాలంటే ఓటుతోనే సాధ్యం

**బరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్**

**ఐఏఎస్ జీలుగుమిల్లి ..( మీ వార్త ప్రతినిధి)**

హక్కులు సాధించుకోవాలంటే అందరం ఓటు హక్కు ఐక్యతతో వినియోగించుకోవాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ ఐఏఎస్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిర్రివారిగూడెం లో షాలోమ్ హోలీ మౌంటైన్ చర్చ్ నందు ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా నాయకులు విజయవాడ జోనల్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, హోటల్ గ్రాండ్ ఆర్య గ్రూప్స్ ఎండి రాఘవయ్య చౌదరి, ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ ఫౌండర్ నేషనల్ జనరల్ సెక్రెటరీ రెవరెండ్ డాక్టర్ పి. జీవన్ కుమార్ తో పాటు విజయ్ కుమార్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు ఉన్నాయని గుర్తు చేశారు. గిరిజనులు తన సంప్రదాయాలను పాటిస్తూ వారికి నచ్చిన ఏ మతాన్ని



అయినా స్వీకరించినా కులం మారదని పేర్కొన్నారు. ఎస్సీలకు ఓబీసీలకు వర్తించే చట్టాలు గిరిజనులకు వర్తించవని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు తీరని అన్యాయం జరుగుతుందని పాలకులే గిరిజనుల పాలిట శాపంగా మారారని ఆరోపించారు. గిరిజనులకు దక్కాల్సిన సౌకర్యాలు అందించకుండా ప్రభుత్వాలు దగ చేస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు సముచిత స్థానం లభించాలన్న వారి హక్కులను సాధించుకోవాలన్న ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. తమను తాము పాలించుకున్న నాడే హక్కులు సాధించుకోగలుగుతామని అన్నారు. మతాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి వారు ఓట్లతో చట్టాలను చుట్టాలుగా చేసుకుని రాజ్యమేలుతున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలంటే అందరం ఐక్యతతో పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు చేశారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు ఎస్సీలకు చేయూతనిస్తూ వారు నడవవలసిన మార్గాలను వివరించాలని ఆ బాధ్యత పాస్టర్లపై ఉందదని అన్నారు. సమావేశానికి ఆహ్వానించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో షాలోమ్ హోలీ మౌంటైన్ చర్చ్ పాస్టర్ జేమ్స్ విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ చిర్రి జగదాంబ, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, నారం శంకరం, వంక నాగమణి, పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు..

# పోలవరం నియోజకవర్గ అభివృద్ధి పనులపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు భేటీ..

**జీలుగుమిల్లి.( మీ వార్త ప్రతినిధి)** పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈరోజు గౌరవ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలవం నియోజకవర్గంలోని ఐటీడీఏ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, గిరిజన ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలను ఎమ్మెల్యే బాలరాజు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి తీసుకువెళ్లారు.నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే ఐటీడీఏ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి అంశాలపై కూడా మంత్రి తో చర్చించారు. పోలవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే బాలరాజు కోరగా, సంబంధిత అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. . ఈ భేటీ ద్వారా పోలవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభించనుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు..



# స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుగా సమస్యాత్మక గ్రామాల గుర్తింపుపై అవగాహన సమావేశం

**కోరుకొండ ఆగస్టు 20 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో,పారదర్శకంగా నిర్వహించేందుకు ఎంపీడీవో బి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ఎం సునీత, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రమేష్,లు ముందస్తు చర్యలు చేపట్టారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలకుతావులేకుండాసమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంపై అధికారులుదృష్టిసారించారు.కోరుకొండ మండల పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, సున్నితమైన ప్రాంతాలను గుర్తించేందుకు మండల అధికారులు, వీఆర్వోలు, మహిళా పోలీసులు, పంచాయతీకార్యదర్శులతో అవగాహన కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాల్లోగురువారంనిర్వహించారు. గ్రామస్థాయిలో ఉన్న పరిస్థితులు, గతంలో చోటుచేసుకున్న వివాదాలు, రాజకీయంగా సున్నితమైన ప్రాంతాలు, వ్యక్తుల మధ్య ఉన్న విభేదాలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు.
ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో చిన్నపాటి వివాదాలు సైతం పెద్ద సమస్యలకు దారితీయకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సమావేశంలో సూచించారు. గ్రామాల్లో



శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలనితెలిపారు.ముఖ్యంగా గత ఎన్నికల సమయంలో జరిగిన సంఘటనలు, రాజకీయ వర్గాల మధ్య ఉన్న విభేదాలు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, పాత కక్షలు వంటి అంశాలను పరిశీలించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు, బెదిరింపులు, గొడవలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించడం ద్వారా సమస్యలను నివారించవచ్చని అధికారులు పేర్కొన్నారు.
వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, స్థానికంగా ఉన్న పరిస్థితులనుఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలతో సన్నిహితంగా ఉండే అధికారులు ఎన్నికల సమయంలో కీలక పాత్ర పోషించాలని



తెలిపారు.
మహిళా పోలీసులకు ప్రత్యేక సూచనలు
ఎన్నికల సమయంలో మహిళలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని మహిళా పోలీసులకు సూచించారు.
సమస్యాత్మకంగా గుర్తించిన గ్రామాలు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ కృషి చేయాలన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం

**"దోమ్మల నివారణ మనందరి బాధ్యత పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్షణ"**

**జిల్లా మలేరియా అధికారిని శ్రీమతి ఏ జ్ఞానశ్రీ**




**మచిలీపట్నం ఆగస్టు 20(మీ వార్త ప్రతినిధి)** వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారిఆదేశానుసారం జిల్లా మలేరియా అధికారిని వారి ఆధ్వర్యంలో ఈరోజు మలేరియా వ్యాధికి కారణమైనటువంటివ్యాధికారకమును దోమలో సర్ రోనాల్డ్ రాస్ గారు 1897 ఆగస్టు 20వ తేదీన కనుగొనిన సందర్భంగా ఈరోజు ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుచున్నది.
ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారిని శ్రీమతి ఏ జ్ఞానశ్రీ గారు మాట్లాడుతూ వ్యాధి వ్యాప్తి చేయు దోమలను నిర్మూలించుట ద్వారానే మలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధులను నియంత్రించవచ్చునని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ రోషన్ ఖాన్ ఎపిడిమిక్ సెల్ యూనిట్ ఆఫీసర్ రాఘవులు, వెంకటేశ్వరరావు, సత్యం సుమన్ సుధాకర్ మరియు మలేరియా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగడపల్లి గ్రామంలో డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టిన... పంచాయతీ కార్యదర్శి భానోతు వెంకటేశ్వర్లు

**పోలవరం మీ వార్త ఆగష్టు 20** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలవరం మండలం ప్రగడపల్లి గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే చర్యల్లో భాగంగా డ్రైనేజీ పూడికతీత పనులు ప్రగడపల్లి పంచాయతీ కార్యదర్శి బానోతు వెంకటేశ్వర్లు చేపట్టారు. గ్రామంలో మరియు కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి, పూడికను తొలగిస్తూ మురుగునీరు సజావుగా ప్రవహించేలా పనులు నిర్వహిస్తున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా ముందస్తుగా పూడికతీత పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. కాలువల్లో పూడిక తొలగించడంతో మురుగునీటి సమస్య తగ్గడంతో పాటు దోమల బెడద, అపరిశుభ్రత నివారించవచ్చని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని అధికారులు సూచించారు. డ్రైనేజీ పూడికతీత పనులను స్థానికులు అభినందించారు.

## ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా హై స్కూల్ నీ సందర్శించిన ఎస్సీపీసీఆర్ మెంబర్ - డాక్టర్ మానస



**ఉప్పలగుప్తం ఆగస్టు 20 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం హైస్కూల్ ని సందర్శించిన ఎస్సీపీసీఆర్ మెంబర్ డాక్టర్ మానస ఈరోజు ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పాఠశాల వద్ద పరిసరాలను సందర్శించి దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలను గురించి సూచించడం జరిగింది. వర్షాకాలంలో రోగాలు విస్తరించకుండా తీసుకోవలసిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు గురించి పిల్లలకు వివరించడం జరిగింది పిల్లలు ఆరోగ్యం కోసం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఉపాధ్యాయులకు తెలియజేశారు.

## టీడీపీ ఇంటి ఇంటికి ప్రచారం

**వేలేరుపాడు, ఆగస్టు 20 (మి వార్తా ప్రతినిధి)** వేలేరుపాడు గ్రామంలో టీడీపీ నిర్వహించిన డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ,పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బొరగం శ్రీనివాసులు డోర్ టూ డోర్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరావరపు అశోక్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రామ తులసమ్మ కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి

**తల్లాడ మీ వార్త ప్రతినిధి.20.8.2026** స్థానిక తలాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చి కృష్ణారెడ్డి సతీమణి వేమిరెడ్డి రామ తులసమ్మ సంవత్సరిక కార్యక్రమం గురువారం తల్లాడ మండలం లో వారి స్వగృహంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# గిరిజన భూములపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విడనాడాలి

**1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**భూపోరాట నాయకులపై పెట్టిన అక్రమ పెట్టిన రౌడీ షీట్ కేసులను ఎత్తివేయాలి**

**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 20 ( మీ వార్త ప్రతినిధి )** ఈ నెల 22 ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్యాలయం జోడే సూర్యచంద్రం పిలుపునిచ్చారు. అయన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. శ్రీనివాసరావు కన్వీనర్ జి సూర్య కిరణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కె శ్రీనివాసరావు మాట్లాడుతూ,

గిరిజనుల భూములు గిరిజనులకే దక్కాలని, పోరాడుతున్న బుట్టాయిగూడెం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు అందుకుల ప్రాన్సిస్ జిలుగుమిల్లి మండలం నాయకులు తెల్లం దుర్గారావు పై పెట్టిన రౌడీషీట్ కేసులు నమోదు చేయడం ప్రశ్నించే గొంతును నిలిమేయడమేనని ప్రభుత్వ వైఖరిని ఖండించారు

తక్షణమే ఈ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు గిరిజనుల భూములకు రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన భూముల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, అధికారులు గిరిజనుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. గిరిజనుల భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, 1/70 చట్టం అమలులో ఉన్నప్పటికీ గిరిజనుల భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల భూముల పరిరక్షణకు చట్టపరమైన రక్షణ కల్పించడంతో పాటు, అన్యాక్రాంతమైన భూములను తిరిగి గిరిజనులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములకు రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలని శ్రీనివాసరావు అన్నారు. గిరిజనుల భూముల సమస్యలను



పరిష్కరించాలని, వారి హక్కులను కాపాడాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతున్న నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యలపై పోరాడటం నేరం కాదని, గిరిజనుల హక్కుల కోసం ప్రశ్నిస్తున్న వారిపై పోలీసు కేసులు పెట్టి ఉద్యమాలను అణచివేయాలని చూడటం సరికాదన్నారు. భూపోరాట నాయకులు, గిరిజనుల తరపున పోరాడుతున్న నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులన్నింటినీ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గిరిజనుల భూములపై జరుగుతున్న అక్రమాలు, ఆక్రమణలను అరికట్టాలని కోరారు. గిరిజనుల భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన గిరిజనులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిరిజనుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం, గిరిజనుల భూముల పరిరక్షణ, 1/70 చట్టం పటిష్ట అమలు కోసం జరిగే పోరాటానికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 2వ తేదీన జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను గిరిజనులు, భూ హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కె. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గిరిజనుల భూములు గిరిజనులకే దక్కేలా చర్యలు తీసుకోవాలని

1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని

గిరిజనుల భూముల అన్యాక్రాంతాలను అరికట్టాలని

భూపోరాట నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గిరిజనుల భూ సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని గిరిజనుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిపై నిర్బంధ, వేధింపు చర్యలను నిలిపివేయాలని

జరుగుతున్న ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టిన పాలెం గ్రామ సిపిఎం పార్టీ సభ్యులు భూపారాట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నోరు పారేసుకోవద్దు

**ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదు**

**మాజీ ఎమ్మెల్యే బాలరాజుపై టీడీపీ నాయకుల మండిపాటు**

**కుక్కునూరు ఆగస్టు 20 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో గిరిజనులకు చేపట్టిన పోలవరం భూసేకరణ ప్రక్రియలో స్థానిక టీడీపీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం. బాలరాజు చేసిన వ్యాఖ్యలను రెండు మండలాల టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల అధ్యక్షులు ములిశెట్టి. నాగేశ్వరరావు, అమరవరపు. అశోక్ మాట్లాడారు.గిరిజనులకు భూమికి భూమి ఇవ్వటానికి సేకరిస్తున్న భూసేకరణలో ఎటువంటి అవినీతి చోటు చేసుకోలేదని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు 41.15 లో కాంటూరు పరిధిలో ముంపునకు గురవుతున్న గ్రామాల నిర్వాసితులకు క్షేత్రస్థాయిలో పరిహారం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందని తెలిపారు. గత ప్రభుత్వంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో సంభవించిన వరదలకు సర్వం కోల్పోయిన బాధితులకు కనీసం ఉల్లిపాయ,టమాటా కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం పునరావాస పనులు వేగంగా జరుగుతున్న తరుణంలో పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కావాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం,స్థానిక నాయకులు పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలోనే తెల్లం.బాలరాజు ఎమ్మెల్యేగా పనిచేసిన హయాంలో కోట్లాది రూపాయల అక్రమాలు జరిగాయని అందుకు నిలువెత్తు సాక్షాధారాలు ఉన్నాయని ఘాటుగా సమాధానం ఇచ్చారు.అనవసరంగా లేనిపోని ఆరోపణ



చేస్తూ నోరు పారేసుకుంటే సహించేది లేదని ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చుక రాజు, బొల్లు కృష్ణార్జునరావ్, పులి శ్రీనివాస్, రమణ రాజు, ఉదయ్, సరిహద్దు సత్యనారాయణ, నరేంద్ర రాజు, భాస్కర రావు, కోటి, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# పాయకరావుపేట అంబేద్కర్ కోలనీలోని ే ఎదల ఇండ్లకు కరెంటు మీటర్లు మంజూరు చేయాలి

పాయకరావుపేట, , ఆగస్టు 20 : మీ వార్త ప్రతినిధి,,పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట గత 40 సంవత్సరాలుగా గుడిసెలు, పాకలు వేసుకొని జీవనం సాగిస్తున్న సుమారు 45 కుటుంబాల పేదల ఇండ్లకు కరెంటు మీటర్లు మంజూరు చేయాలని పాయకరావుపేట విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు ధర్నా నిర్వహించారు. ఈ సదర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ... గత 40 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని జీవిస్తూ ఆధార్ కార్డులు, ఓటు హక్కులు కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం పేదలకు కరెంటు మీటర్లు మంజూరు చేయలే దని విమర్శించారు.




గత 12 సంవత్సరాల క్రితం అధికారులు ఇక్కడ అందరికీ కూడా మీటర్లు మంజూరు చేశారని, ఆ తరువాత ప్రభుత్వం ఈ మీటర్లు వెనక్కి తీసుకెళ్ళిపోయారని అన్నారు. వీరిలో ఆరుగురికి మీటర్లు ఇవ్వడం జరిగిందనీ, వారికి కరెంటు సదుపాయం బాగానే ఉందని చెప్పారు. ఇప్పుడు విద్యుత్ శాఖ ఏడిఈ గారిని అడుగగా ఎన్ఓసిలు తీసుకువస్తే పేదలందరికీ మీటర్లు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. నిత్యం దోమలు, పాములు మధ్య నివసిస్తున్నామన్నారు. ఇక్కడ నివసిస్తున్న అందరమూ ఎస్సీ కులమునకు చెందినవారము కాబట్టి సబ్సిడీతో కూడిన మీటర్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లోవమ్మ, యేసురత్నం, బుజ్జమ్మ అంజమ్మ, ఆకుల లలిత, భారతి సంధ్య, మంజు మణి, మరియమ్మ, అప్పారావు, బాబ్జి, రాజు, నంద తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో టిఫిన్ సెంటర్లో అగ్ని ప్రమాదం

**మేడ్చల్ :** కీసర గ్రామంలో టిఫిన్ సెంటర్లో సిలిండర్ లీకేజీతో ఒక్కసారిగా మంటలు చెల రేగాయి. ఉదయాన్నే టిఫిన్ తయారీ కోసమై సిలిండర్ వెలిగించడంతో ఒక్కసారిగా మం టలు ఎగసిపడ్డాయి అక్కడున్న వారు వెంటనే అప్రమత్తమై బయటకు పరుగులు తీ శారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. . ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం...

**తుగ్గలి:** భారత ఎన్నికల సంఘం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నందు అభ్యంతరాల సవరణ కొరకు ప్రత్యేక క్యాంపెయిన్లను నిర్వహిస్తున్నట్లు తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.గురువారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 31.07.2026 నుండి 30.08.2026 వరకు క్లెయిములు మరియు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని ఆయన తెలియజేశారు.ప్రజలకు మరింత చేరువలో సేవలు అందించేందుకు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విస్తృతంగా నిర్వహించేందుకు ఆగస్టు నెల 22,23,29 మరియు 30 తేదీలలో కర్నూలు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం నందు సంబంధిత బూత్ లెవల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారని,ఫారం-6 అర్హత కలిగిన కొత్త ఓటర్ల నమోదు చేస్తారని, ఫారం-7 ద్వారా మరణించిన వారు, ఇతర ప్రదేశాలకు తరలి వెళ్లిన వారి పేర్ల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని,ఫారం-8 ద్వారా పేరు, వయస్సు,చిరునామా వంటి వివరాలలో దిద్దుబాట్లు నిర్వహిస్తారని,ఫారం-8ఏ ద్వారా ఒకే నియోజకవర్గంలోపు చిరునామా మార్పులను అధికారులు నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు.కావున కర్నూలు జిల్లా ప్రజలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలను సద్వినియోగం చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చేసుకోవాలని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.

## దళితవాడ స్మశాన సమస్యను పరిష్కరించండి

**వారం రోజుల్లోపు పరిష్కరించకపోతే రోడ్లను దిగ్బందిస్తాం**

## ప్రపంచ దోమల దినోత్సవం




**మచిలీపట్నం ఆగస్టు 20(మీ వార్త ప్రతినిధి)** ఈ రోజు యు పి హెచ్ సి వర్రెగూడెం పరిధిలో ఉన్న జై హింద్ హై స్కూల్ నందు దోమల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులతో దోమల నివారణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, దోమల పుట్టుకను ఎలా నివారించాలి, నీరు నిల్వ ఉండకుండా చూడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. 1897 ఆగస్టు 20న సర్ రోనాల్డ్ రాస్ దోమలు మలేరియా వ్యాధి వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయని నిరూపించిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఓ ఆఫీస్ సూపర్వైసర్, సూరిబాబు గారు, హెల్త్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ రావు , ఏ ఎన్ ఎం, వి. సుజాత , ఆశలు పాలుగోన్నారు.

"దోమల నివారణ మనందరి బాధ్యత -- పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్షణ."

## గంట సాయి కృష్ణ మృతి పట్ల సంతాపం



**లింగపాలెం, ఆగస్టు 20 ( మీ వార్త విలేఖరి)** మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు గంట సాయి మృతి పట్ల టీడీపీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. గురువారం అయన స్వగృహం వద్ద అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏలూరు జిల్లా టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, మఠంగూడెం గ్రామపార్టీ అధ్యక్షులు తూంపాటి కిషోర్, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు అన్నప్పనేని వెంకన్న బాబు, ఇసుక శ్రీను, చినబాబు, సోంబాబు, రాజారెడ్డి,జాస్తి శ్రీను,రాయంకుల సిటీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రాలలో స్పెషల్ క్యాంపింగ్ డేస్ వేలేరుపాడు



**వేలేరుపాడు ఆగస్టు 20 (మి వార్తా ప్రతినిధి)** శ్రీయుత రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్(జజుూ), అమరావతి, ఆంధ్రప్రదేశ్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్, ఏలూరు జిల్లా, ఏలూరు వారి ఆదేశముల మేరకు వేలేరుపాడు మండల పరిధిలోని 23 పోలింగ్ కేంద్రాలలో 2026 ఆగస్టు 22, 23 మరియు 29, 30 తేదిలలో సంబంధిత పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు (దీూా), మరియు బూత్ స్థాయి ఏజెంట్లతో (దీూా) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు వారి వారి పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపింగ్ డేస్ (ప్రత్యేక ప్రచార రోజులు) నిర్వహించెదరు. సదరు స్పెషల్ డ్రైవ్ నందు, కట్ ఆఫ్ తేది 01.10.2026 నాటికి 18 సంవత్సరములు నిండిన వారు కొత్త ఓటర్ గా నమోదు చేసుకోవటం, ఓటర్ ఐడి లోని పేరు, జెండర్ సవరణ కొరకు, ఓటును ఒక పోలింగ్ స్టేషన్ నుంచి వేరొక పోలింగ్ స్టేషన్ కు లేదా వేరొక నియోజకవర్గం నకు బదిలీ మొదలగు వాటి సంబంధిత ఫారమ్ ల ద్వారా దరఖాస్తు చేసుకొనవచ్చును. కావున సదరు అవకాశమును వేలేరుపాడు మండలం లోని అన్ని గ్రామముల ప్రజలు వినియోగించుకొనవలసినదిగా తెలియచేయడమైనది. తహశీల్దార్, వేలేరుపాడు మండలం. ఇందలి ప్రతి వేలేరుపాడు మండలములోని అందరూ ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా వారికి ప్రచురణ నిమిత్తం

## స్థానిక సంస్థల్లో బీసీలకు పెద్దపీట.. ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం

**రామన్నపేట పీఏసీఎస్ అధ్యక్షుడు మురాల ధనేష్**



**పెడన ఆగస్టు 20(మీ వార్త ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) అభ్యున్నతి దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయంపై రామన్నపేట పీఏసీఎస్ అధ్యక్షుడు మురాల ధనేష్ స్పందిస్తూ.. దశాబ్దాలుగా బీసీ వర్గాల రాజకీయ సాధికారత కోసం ఎదురుచూస్తున్న తరుణంలో, ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేలా సీఎం చంద్రబాబు నాయుడు ఈ వెసులుబాటు కల్పించారని పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అట్టడుగు వర్గాల ప్రజలకు, నాయకులకు ఈ రిజర్వేషన్ల పెంపు ద్వారా స్థానిక సంస్థల్లో సముచితమైన ప్రాతినిధ్యం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామస్థాయిలో నాయకత్వం ఎదిగేందుకు, ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిమళించడానికి చక్కటి అవకాశం దొరుకుతుందని ధనేష్ వెల్లడించారు.

# ఎమ్మెల్యే మత్స్యలింగం ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరిన కొర్రాయి టీడీపీ అధ్యక్షుడు కిండంగి లైకోన్

**బి దుంబ్రిగూడ, ఆగస్టు 20 ( మీ వార్త విలేఖరి )** అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సమక్షంలో దుంబ్రిగూడ మండల వైసీపీ అధ్యక్షుడు పాంగి పరశు రామ్ ఆధ్వర్యంలో దుంబ్రిగూడ మండలం కొర్రయి పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు కిండంగి లైకోన్ వైసీపీలో చేరారు. మరియు వారితో అంజోడ, జాంకరవలస, జాముగూడ, బొందుగూడ గ్రామాలనుంచి 100 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గతంలో కూటమికి నమ్మి మద్దతుగా పని చేశామని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని విమర్శించారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక సంక్షేమ పథకాలు, హామీలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలని నిర్ణయించుకుని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతాం" అని హామీ ఇచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను నమ్మి ప్రజలు మోసపోకూడదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకం తగ్గిపోతోందని, కొర్రయి గ్రామ పంచాయితీకి చెందిన టీడీపీ ముఖ్య కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.అరకు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ ప్రజల మద్దతు పెరుగుతోందని, రానున్న రోజుల్లో మరిన్ని టీడీపీ నాయకులు పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అరకు ఎమ్మెల్యేరేగం మత్స్యలింగం తెలిపారు. కిల్లో హరిచంద్ర, పాంగి కొగేష్, బురిడి త్రినాథ్, కిల్లో శత్రుగుణ, బురిడి పరశురామ్, బురిడి జగన్నాథం, వంతల బాబురావు, వంతల మోహన్ రావు, పాంగి పురుషోత్తం, వంతల గోవింద్, బురిడి రఘునాథ్, కొర్ర కామరాజు, పాంగి హరి, సొంగుల సత్యారావు, కిండంగి ధర్మరావు, వంతల డోంబ్రు, బురిడి రామ్మూర్తి, కిండంగి చందర్, పూజారి కృష్ణ, బురిడీ లైకోన్, పాంగి గాసిరం, పాంగి గోవర్ధన్, పాంగి దొన్ను, పాంగి మోను, వంతల అర్జున్, వంతల గాసిరం, వంతల అప్పారావు, కిల్లో జైరాం, పూజారి లక్ష్మణ్ రావు, వంతల దొన్ను తదితరులు పార్టీలో చేరారు.ఎఈ కార్యక్రమంలో హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ రేగం చాణక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ( వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి) పాంగి నరసింగరావు, దుంబ్రీగూడ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొట్టంగి రామ్ ప్రసాద్, సొవ్వ పంచాయితీ రైతు విభాగం అధ్యక్షుడు పొండోయి అశోక్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ కిల్లో



ధర్మానాయుడు, మండల యువజన విభాగం నాయకులు కొర్ర చిన్న బాబు అనంతగిరి మాజీ ఎంపీపీ శెట్టి నీలవేణి, అరకు ప్రచార విభాగం అధ్యక్షుడు కొండబాబు మాజీ సర్పంచ్ పంచాయితీ రాజ్ జిల్లా జనరల్ సెక్రెటరీ గుమ్మ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్ మండల నాయకులు దామోదర్ అరకు వ్యాలీ మండల ఉపాధ్యక్షుడు పల్లసింగి విజయ్ కుమార్, మండల నాయకులు సోమేష్, చందు ముఖ్య నాయకులు తదితరులు హాజరయ్యారు.

## భవిష్యత్ కెరీర్ మార్గదర్శకత్వం మరియు ఏ .ఐ.ఆధారిత కెరీర్ అవకాశాలపై అవగాహన సదస్సు



**మచిలీపట్నం ఆగస్టు 20(మీ వార్త ప్రతినిధి)** లక్ష్మీకాంత్ జొన్నలగడ్డ ఏ ఐ కన్సల్టెంట్ మేనేజర్ ఢ వ్యవస్థాపకులు, విన్నర్స్ ఇన్ఫోసర్వీసెస్,ఈ సదస్సులో విద్యార్థులకు భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు (ఏ ఐ) ద్వారా ఏర్పడనున్న కెరీర్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని సాధించడానికి సమస్య పరిష్కార నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన , కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా వివరించారు.

## పాయకరావుపేటలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి ,,

### మాజీ ఉప సర్పంచ్ జగతా శ్రీను,,



**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,**ఆగస్టు 20 : పట్టణంలోని మంగవరం రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద వాల్వు మరమ్మత్తులకు గురై నాలుగు రోజులుగా సమీప ప్రాంత ప్రజలకు తాగునీరు సరఫరా జరుగక ఇబ్బందులు పడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ జగతా శ్రీను తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే వాటర్ ట్యాంకు వాల్వుకు మరమ్మత్తులు చేపట్టి తాగు నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శి లగుడు అప్పల శివరామ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగతా శ్రీను మాట్లాడుతూ... మంగవరం వెళ్లే దారిలో ఉన్న ట్యాంకు వద్ద వాల్ మరమ్మత్తులకు చేరుకొని నాలుగు రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోదని విమర్శించారు. నిధులు కొరత, బిల్లులు చెల్లింపుల్లో ఇబ్బందులు ఉన్నాయని సాకులు చెబుతూ పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. అవసరమైతే వాల్వు మరమ్మతులకు అవసరమయ్యే నిధులు తాను సమకూరుస్తానని పంచాయతీ కార్యదర్శికి తెలిపినట్లు చెప్పారు. పాయకరావుపేట పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, ఎక్కడపడితే అక్కడ చెత్త, కాలువల నిండా మురుగునీరు ఉందని, తక్షణమే పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న ట్లు జగతా శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట పంచాయతీ మాజీ వార్డు సభ్యులు జగతా శ్రీనివాస్, తుమ్మలపల్లి సతీష్, పోసిన వీరబాబు, కోసూరు మధు, జె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మెటల్ పరిచి వదిలేసిన వైనం.. రాకపోకలకు ప్రజల నానా అవస్థలు!

### రహదారి పనులపై విచారణ జరపాలి: జిల్లా కలెక్టర్‌కు ఉప సర్పంచ్ వినతి

**ఎటపాక, ఆగస్టు 20 (మీ వార్త విలేఖరిఎటపాక** మండలం రాంగోపాలపురం పంచాయతీ పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, ప్రజల రవాణా కష్టాలను తీర్చాలని పంచాయతీ ఉప సర్పంచ్ పెరుమాళ్లపల్లి పార్వతి ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు.

**అరకొర పనులతో కాంట్రాక్టర్ చేతులెత్తేత..**

గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) నిధుల కింద పండువారిగూడెం నుండి రాంగోపాలపురం వరకు నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ పనులను రాంబాబు అనే కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. అయితే, రహదారిపై కేవలం మెటల్ (రాళ్లు) పరిచి, ఆ తర్వాత నిర్మాణ పనులను గాలికొదిలేశారని ఉప సర్పంచ్ ఆరోపించారు. రోడ్డంతా కంకర తేలి ఉండటంతో వాహనదారులు, బాటసారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతూ తీవ్ర





ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

ఈ పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు ఇప్పటికే నిధులు చెల్లించినప్పటికీ, మిగిలిన పనులను పూర్తి చేయకుండా నిలిపివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల పురోగతిపై ప్రశ్నించినా కాంట్రాక్టర్ నుంచి సరైన సమాధానం రావడం లేదని, దీనిపై స్థానిక డీఈ, జేఈలకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఉప సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

ప్రజల నిధులను దుర్వినియోగం చేస్తూ పనులను మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్‌పై, నిర్లక్ష్యం వహించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రజల రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, యుద్ధప్రాతిపదికన బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కిల్లో సాయిరామ్ సుడిగాలి పర్యటన



**దుంబ్రిగూడ, ఆగస్టు 20 ( మీ వార్త విలేఖరి ):** పెదబయలు మండలం రూడకోట పి హెచ్ సి జాముగూడ పంచాయతీ సాఖిరెవ్ గ్రామ ప్రజలతో ముఖముకి కార్యక్రమం లో పాల్గొని గ్రామస్థులు తెపినప్రధాన సమస్యలు రోడ్డులు, మంచి నీటిసమస్యలు తెలిపారు. మరియు పెదబయలు మండలం జాముగూడపంచాయతీ జాముగూడ గ్రామం లో గ్రామస్థులు తెలిపిన ప్రధాన సీసీ రోడ్డు, మినీ పీహెచ్ సి సెంటర్ , అంగనవాడి భవనం, 80 మంది విద్యార్థులకి సరైనవసతి గృహం లేక విద్యార్థులు వర్షానికి చాలా ఇబ్బంది పడుతున్నారు నీ గ్రామస్తులు కమిషన్ దృష్టికి తెలిపారు ఈ సమస్యలను పై దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కారం అయ్యేలా వస్తానని గ్రామస్తులకు తెలిపారు రూడకోట పీహెచ్ సి లోశ్రీ మతి డాక్టర్ పర్విన్ మేడం గారు తో హాస్పటల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు....
ఈ కార్యక్రమంలో
కుడా భూషన్ రావు
తెలుగు రైతు సంఘం పార్లమెంట్ ఉపా ఉపాధ్యక్షుడు అరకు పార్లమెంట్
పాంగి కామేష్
అరకు పార్లమెంట్ సెక్రెటరీ
రామారావు పెదబయలు మండల కార్య నిర్వహణ కార్యదర్శి
కొర్ర దేవా,
మండల యువ మోర్చ అధ్యక్షులు
మజ్జి గుణ నీది, పిసాకమిటీ అధ్యక్షులు
మజ్జి అప్పన్న,
జగత్ రాయ్, పూజారి లక్ష్మీ పతి,
బురిడీ భవన్
మరియు సచివాలయం సెక్రటరీ గారు విఆర్ఓ గారు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గీతాన్ని పూర్తిగా ఆలపించలేని కాంగ్రెసు నాయకులకు దేశ భక్తి లేదని తేటతెల్లమైంది నల్లా పవన్ కుమార్

**అమలాపురం ఆగస్టు 20మీవార్త ప్రతినిధి** స్వతంత్ర ఉద్యమంలో ఆనాడు ఎంతో స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గేయం 150 ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలులో భాగంగా పూర్తి గేయాన్ని ఆలపించాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన సందర్భం లో పూర్తి గేయాన్ని ఆలపిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ లు గేయాన్ని ఆప మనడం అనేక మంది సోషల్ మీడియా వేదికంగా వీక్షించడం జరిగింది. దానిని వాళ్ళు సమర్థించుకునే ప్రయత్నం చేశారు... కానీ వారు పూర్తి వందేమాతరం గేయం పాడము, కేవలం రెండు లైన్ లు మాత్రమే పాడుతాం అని ప్రకటించడం పట్ల వారికి స్వాతంత్రం పట్ల మరియు దేశం పట్ల ఉన్న గౌరవం ఎంత ఉందో అనేది తేటతెల్లమయ్యింది అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ అన్నారు. గురువారం ఆయన అమలాపురం లో ఉన్న డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆరోజు ప్రసంగం లో దిమాగీ నక్సల్ కోసం మాట్లాడి,ప్రధాని మోడీ 2047 నాటికి వికసిత భారత్ దిశగా అడుగులు వేసాలా చర్యలు తీసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ కేంద్ర మాజీ మంత్రి



చిదంబరం ఇటీవల మాట్లాడుతూ ఐ యామ్ ప్రౌడ్ టు దిమాగీ నక్సల్స్ అని ప్రకటించడం చూస్తుంటే దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి, ఆయనకు ఉన్న చిత్త శుద్ధి ఏమిటో తెలుస్తుంది అన్నారు. ఇటీవల పిఠాపురంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ అయిన నూకరాజు కుటుంబాన్ని లవ్ జీహాదీ పేరుతో సాదిక్ ఖాన్ అనే వ్యక్తి నూకరాజు మనవడికి షూటింగ్ ట్రైనర్ గా ఉండి, ఆ పిల్లవాడి తల్లిని ట్రాప్ చేసి ఫోటోలు తీసి, బ్లాక్మెయిల్ చేసి ఆమె బంగారం, నగదు ఆస్తులు కాచేసి ఆమె భర్తను దారుణంగా హత్య చేసి, 'లవ్ జీహాదీ' పేరుతో ఆమెను పెళ్లి చేసుకుంటానని చెప్పి బలవంతంగా మతం మారమని శారీరకంగా, మానసికంగా క్షోభకు గురిచేయడం వల్ల వారి కుటుంబం ఆత్మహత్యకు



పాల్పడ్డారని, ఈత రావడం వలన నూకరాజు మనవడు బ్రతికాడని, నూకరాజు మృతదేహం లభ్యం అయిందని, ఆయన భార్య, కుమార్తె సౌజన్య మృత దేహాలు ఇంకా దొరకలేదని, సాదిక్ ఖాన్ ఆచూకీ కోసం పోలీసులు ముమ్మరంగా సాదిక్ ఖాన్ కోసం గాలిస్తున్నారు అన్నారు. సాదిక్ ఖాన్ లాంటి వ్యక్తులు సమాజంలో ఉండటం చాలా సిగ్గుచేటని, లవ్ జిహాదీ పట్ల సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు మానేపల్లి అయ్యాజీ వేమా, అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, జిల్లా అధికార ప్రతినిధి అరిగెల పుల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలా కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

వద్దకు వెళ్తుంది. మంత్రి ఆమోదించాక లబ్ధిదారుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ అంతా సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లను కేటాయించింది. ఇందులో 1.80 లక్షల ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున రూ.9 వేల కోట్లను, రూఫ్? ఆధునికీకరణలో భాగంగా 70 వేల ఇళ్లకు రూ.2 లక్షల చొప్పున రూ.1,400 కోట్లను అందించనుంది.

**ఈసారి మొదడి విడతలోనే రూ.లక్ష రుణం**

మహిళా సంఘాల ద్వారా రూ.లక్షలను నాలుగు దశలో ఇవ్వనుంది. పునాది దశ దాటిన తర్వాత మొదటి విడత రూ.లక్షను అందిస్తారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో భాగంగా చాలామంది పేదలు పునాది వరకు ఇళ్లను నిర్మించుకోవడంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఈసారి ఆ పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రూ.లక్ష రుణం ముందే ఇచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పునాది దశ దాటిన తర్వాత సర్కార్? నుంచి జమయ్యే రూ.లక్షను లబ్ధిదారులు మహిళా సంఘానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

**ఇందిరమ్మ అర్హుల జాబితా ప్రకటన**

మరోవైపు హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లను ఈనెల 27 నుంచి కేటాయించనున్నారు. 27 నుంచి 31 వరకు రోజుకు 4 నియోజకవర్గాల్లో పూర్తి పారదర్శకంగా లాటరీ నిర్వహించనున్నట్లు హౌసింగ్? బోర్డు వైస్? ఛైర్మన్? వీపీ గౌతమ్? పేర్కొన్నారు. క్యూర్? పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 7 వేల 340 ఎల్?ఐజీ ఫ్లాట్లకు 60 వేల

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112